
# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



## తూర్పుగోదావరి

జిల్లా వార్తలు

గురువారం 9 మే 2024




## ఎన్‌ఆర్‌ఐలు వస్తున్నారు..

ఈ సారి ఎన్నికల్లో విదేశాల్లో ఉంటున్న జిల్లాకు చెందిన వారు ఓటు వేసేందుకు ప్రత్యేకంగా స్వస్థలాలకు వస్తున్నారు. వీరు ముందుగానే టిక్కెట్లు రిజర్వ్ చేసుకుని విమానాల్లో వచ్చి ఓటు వేసి కుటుంబసభ్యులు, తల్లిదండ్రులతో వారం పది రోజులు గడిపేలా ఏర్పాట్లు చేసుకున్నారు. అమెరికా, ఇంగ్లండ్, ఐర్లాండ్, ఆస్ట్రేలియా, దుబాయ్‌తో పాటు గల్ఫ్ దేశాల నుంచి అధికంగా వస్తున్నారు. పిఠాపురం నియోజకవర్గానికి చెందిన వారే సుమారు వెయ్యి మంది వరకూ ఓటు వేసేందుకు స్వదేశానికి వస్తున్నట్టు చెబుతున్నారు. దీంతో జిల్లాలో ఉన్న రాజమహేంద్రవరం మధురపూడి ఎయిర్‌పోర్ట్ గత వారం రోజులుగా కిటకిటలాడుతోంది. రాష్ట్రంలో గత ఐదేళ్లల్లో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు, సంఘటనలు అందరినీ కలచివేయడంతో పాటు ఇలాగే ఉంటే మన భావితరాల భవిష్యత్తు ఏమిటనే ఆలోచన అందరినీ ఓటు వేయాలనే సంకల్పం వైపు నడిపిస్తున్నట్టు పలువురు చెబుతున్నారు. గతంలో ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారు కేవలం 20 నుంచి 40 శాతం మంది మాత్రమే వచ్చి ఓటు వేసేవారు. ఈసారి అది 80-90 శాతం వరకూ ఉంటుందని అంచనా.



# ఇద్దరు మంత్రులకూ.. ముచ్చెమటలు

## ఫ్యాన్ గాలి వీయక ఉక్కబోత

- గోపాలపురంలో తానేటి వనిత.. రూరల్‌లో వేణు ఎదురీత
- డీలాపడుతున్న వైసీపీ అభ్యర్థులు
- దూసుకుపోతున్న కూటమి
- జిల్లాలో రాజకీయం రసవత్తరం



మంత్రి వేణు

మంత్రి వనిత

(రాజమహేంద్రవరం -ఆంధ్రజ్యోతి)

జిల్లాలో మంత్రులకు ముచ్చెమటలు పడుతున్నాయి. ఐదేళ్ల పాటు అధికారం అనుభవించిన రాష్ట్రం హోంమంత్రి తానేటి వనిత, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుకు తమ నియోజకవర్గాల్లో ఎదురీత తప్పడం లేదు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత కనిపిస్తుంది. ఉద్యోగులంతా వన్‌సైడ్‌గా కూటమికి అనుకూలంగా పోస్టల్ బ్యాలెట్ ఓటేసినట్టు ప్రచారం సాగడమే దానికి ఉదాహరణ. ఈ నేపథ్యంలో జిల్లాలోని వైసీపీ అభ్యర్థులకు ఉక్కబోతతో పాటు ముచ్చెమటలు పడుతున్నాయి.ఇక ఎన్నికలకు మూడే రోజుల సమయం ఉంది. ఈ నెల 11వ తేదీ సాయంత్రంతో ప్రచారం నిలిపివేయాలి.దీంతో వైసీపీ అభ్యర్థులు ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి మేనిఫెస్టో ప్రజల భుజం తట్టగా.. వైసీపీ మేనిఫెస్టో చతికిలపడిన సంగతి తెలిసిందే. దీంతో పాటు సీఎం జగన్ విధానాలకు అన్ని వర్గాల ప్రజలు విసిగివేసారిపోయారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని మంత్రులతో పాటు వైసీపీ ఎమ్మెల్యేలంతా ఎదురీదక తప్పడం లేదు. జిల్లాలో రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థిగా కూటమి నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటు పురందేశ్వరి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆమె ఇప్పటికే ప్రజల మనసులు చూరగొన్నారు. జనం నోట ఆమె మాటే వినిపిస్తోంది. దీంతో వైసీపీ అభ్యర్థి డా.గూడూరి శ్రీనివాస్ వెనకబడినట్టే. ముఖ్యంగా కొవ్వూరు నుంచి వైసీపీ అభ్యర్థిగా గెలిచి, రాష్ట్ర హోంమంత్రిగా ఉన్న తానేటి వనిత ప్రస్తుతం గోపాలపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. కొవ్వూరులో గ్రూపు తగాదాల వల్ల ఆమెను అక్కడకు పంపారు. కానీ అక్కడా ఆదరణ కనిపించడం లేదు. మంగళవారం రాత్రి నల్లజర్లలో వైసీపీ ర్యాలీలో భాగంగా కొందరు వైసీపీ కార్యకర్తలు టీడీపీ సీనియర్ నేత ముళ్లపూడి బాపిరాజు ఇంటి ముందు కవ్వింపు చర్యలకు దిగడం పెద్ద ఘర్షణకు దారితీసింది. అప్పటికి హోం మంత్రి వనిత అందుబాటులో ఉన్నా పట్టించుకోలేదు. వైసీపీ మళ్లీ వస్తే ఇటువంటి కవ్వింపు చర్యలు తప్పవని.. శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు బలంగా నమ్ముతున్నారు. గోపాలపురం టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు వైపే ఓటర్లు చూస్తున్నారు. దానికి తోడు సీనియర్‌నేత ముళ్లపూడి బాపిరాజు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. జనసేన అండగా ఉంది. ఇక రాజమండ్రి రూరల్ నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి చెల్లుబోయిన వేణు కూడా ఎదురీదుతున్నారు. ఆయన స్థానికుడు కాకపోవడంతో పాటు, వైసీపీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఇబ్బందిగా మారింది. సిట్టింగ్ ఎమ్మెల్యే, తెలుగుదేశం అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరికి మంచి వాడనే పేరుంది. పైగా జనసేన, బీజేపీ మద్దతు ఉంది.దీంతో ఆయన ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. రాజమండ్రి సిటీలో టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి వాసు, వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ పోటీపడుతున్నారు. భరత్‌కు సిటీలో గ్రూపు తగాదాలు ఉన్నాయి. టీడీపీ అభ్యర్థి వాసుకు అన్నివర్గాల మద్దతు లభిస్తోంది. జనసేన, బీజేపీ కేడర్ కలిసివస్తోంది. రాజానగరంలో జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ, వైసీపీ అభ్యర్థి జక్కంపూడి రాజా మధ్యనే పోటీ ఉంది.ఆర్భాటమే కానీ అభివృద్ధి లేకపోవడంవల్ల రాజాకు కలిసి రావడంలేదు. వైసీపీపై ఉన్న వ్యతిరేకత జనసేన అభ్యర్థికి లాభంగా మారింది. టీడీపీ కేడర్ కూడా కలిసిపనిచేయడంతో మరింత బలం చేకూరింది. అనపర్తిలో వైసీపీ అభ్యర్థి డా.సూర్యనారాయణరెడ్డిపై వ్యతిరేకత పెరిగింది. కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి సానుభూతి పెరిగింది.నిడదవోలులో కూటమికి చెందిన జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ బాగా బలపడ్డారు. మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, పార్టీ శ్రేణులంతా సహకరిస్తున్నాయి.లోపాయికారిగా పనిచేసేవారు అనేక మంది ఉన్నారు. కూటమి అభ్యర్థిని ఎదుర్కోవడం వైసీపీ అభ్యర్థి శ్రీనివాసనాయుడుకు సాధ్యం కావడంలేదు.వైసీపీ పట్ల వ్యతిరేకత వల్ల కూడా ఆయన వెనకబడ్డారు.కొవ్వూరులో కూటమి టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు జోష్ మీద ఉన్నారు. పారిశ్రామికవేత్త పెండ్యాల అచ్చిబాబుతో పాటు పార్టీ కేడర్ తోడుగా ఉంది. వైసీపీలో విబేధాలు కలిసివస్తు న్నాయి. దీంతో వైసీపీ అభ్యర్థి తలారి వెంకట్రావుకు ఇబ్బందికర పరిస్థితులేర్పడ్డాయి.




# ఊరెళ్లాలి.. ఓటెయ్యాలి!

## ఓట్ల పండుగకు వస్తున్నారు..

ఊరెళ్లాలి..ఓటెయ్యాలి.. అందరి ఆశ ఇదే.. గోదావరి జిల్లా వాసులంతా ఎక్కడెక్కడో స్థిరపడ్డారు.. వ్యాపారాలు.. ఉద్యో గాలు చేసుకుంటూ సుదూరంగా ఉండిపోయారు. ఒక్క మలికిపురం నియోజకవర్గం నుంచే సుమారు 6వేల మంది హైదరాబాద్‌లో ఉన్నట్టు సమాచారం.. దాదాపు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల పరిధిలోని 22 నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి..అమెరికా, ఆస్ట్రేలియా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో స్థిరపడ్డారు.. అయితే ఈ నెల 13వ తేదీన పోలింగ్ కావడంతో ఆయా ప్రాంతాల నుంచి తిరిగి స్వగ్రామాలకు చేరుతున్నారు. ఇప్పటికే రైళ్లు, బస్సులు, విమానాలకు రిజర్వేషన్లు ఫుల్ అయిపోయాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కొంతమంది మాత్రం తమ సొంత వాహనాల్లో తరలివస్తున్నారు. ఎన్నడూ లేనిది సంక్రాంతికి పండుగకు వచ్చినట్టు ఓట్ల పండుగకు ఊరెళ్లాలి..ఓటెయ్యాలి అంటూ పెద్ద ఎత్తున పల్లెబాట పట్టారు.

- పల్లెకు పోదాం.. ఓటును వేద్దాం చలోచలో..
- తెలంగాణ నుంచి తరలివస్తున్న ఓటర్లు
- హైదరాబాద్, బెంగళూరు, చెన్నై రైళ్ల రిజర్వేషన్లు ఫుల్
- స్వస్థలాలకు వచ్చేందుకు ఎన్‌ఆర్‌ఐల ఆసక్తి
- బస్సు చార్జీలు పెంపు
- విమాన చార్జీలు అంతే
- పలు నియోజకవర్గాల్లో వలస ఓటర్లకు ప్రత్యేక బస్సులు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)/పిఠాపురం/ముమ్మిడివరం/రాజమహేంద్రవరం అర్బన్, మే 8: అన్ని రూట్లు ఓటు వైపే వస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారితో పాటు విదేశాల్లో స్థిరపడిన ప్రవాసాంధ్రులు సైతం ఓటు వేసేందుకు స్వస్థలాలకు వచ్చేస్తున్నారు. గతంలో జరిగిన ఎన్నికలతో పోల్చుకుంటే ఇలా వచ్చేవారి సంఖ్య రెండు రెట్ల కంటే అధికంగా ఉండే అవకాశం ఉంది. ఇప్పటికే రైళ్లల్లో రిజర్వేషన్లన్నీ ఫుల్ కాగా బస్సు, విమాన టిక్కెట్ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. కొన్ని అసోసియేషన్లు ఇప్పటికే ఉద్యోగుల కోసం ఉచితంగా బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించినా అవి పూర్తిస్థాయిలో సరిపోవడం లేదు. వీటితోపాటు ప్రధాన పార్టీల అభ్యర్థులు హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి వలస ఓటర్లపై దృష్టిసారించి ప్రత్యేకంగా బస్సులు పురమాయిస్తున్నట్టు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారడం, ఏపీని కాపాడుకోవాలన్న లక్ష్యం ప్రతి ఒక్కరిలోనూ అధికమైన నేపథ్యంలో వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల రీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఈసారి స్వస్థలాల్లో ఓటు వేయాలనే కృతనిశ్చయానికి వచ్చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి అత్యధికంగా హైదరాబాద్, సికింద్రాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబయి, పుణే తదితర ప్రాంతాల్లో ఎక్కువగానే ఉన్నారు. ప్రవాసాంధ్రుల ఓట్లు కూడా ఈ ఎన్నికల్లో కీలకంగా మారాయి. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఫోన్ల ద్వారా వీరిని సంప్రదించి ఓటు వేసేందుకు రావాలని కోరారు. ఇప్పటికే వీరు ఓటు వేసేందుకు స్వస్థలాలకు రావాలని నిర్ణయించుకోవడం, శని, ఆదివారాలు సెలవు కావడం, పోలింగ్ జరిగే మే 13న సెలవు ప్రకటించడంతో ఇంటికి వచ్చి మూడు రోజులు గడిపినట్టు ఉంటుందని అందరూ ప్రయాణాలకు సిద్ధమయ్యారు.

### రైళ్లన్నీ ఫుల్

13న పోలింగ్ కావడంతో వచ్చే వారంలో రైళ్లలో రిజర్వేషన్లు ఇప్పటికే నిండుకున్నాయి. తెలంగాణలోని హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాజమహేంద్రవరం, సామర్లకోట, పిఠాపురం, అన్నవరం, తుని వచ్చే రైళ్లల్లో రిజర్వేషన్లు అన్నీ ఇప్పటికే ఫుల్ అయ్యాయి. చెన్నై, బెంగళూరు నుంచి వచ్చే రైళ్లల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఎన్నికల పోలింగ్ 13వ తేదీ కాగా.. 11న రెండో శనివారం, 12న ఆదివారం సెలవులు కలిసి రావడంతో సికింద్రాబాద్ నుంచి 10వ తేదీ నుంచి జిల్లాకు వచ్చే రైళ్లలో రిజర్వేషన్లు అయిపోయాయి. 10,11,12 తేదీల్లో వందే భారత్ 170, విశాఖ వందేభారత్ 133, షాలిమార్ వీక్లీ 172, షిర్డీ 120 వెయిటింగ్ లిస్ట్ ఉంది. ఉమ్మడి జిల్లావాసులు హైదరాబాద్‌కి ఎక్కువగా రాకపోకలు సాగించే గోదావరి, ఫలక్‌నుమా, గౌతమి ఎక్స్‌ప్రెస్‌ల్లో 400 వెయిటింగ్ లిస్ట్ ఉండగా.. 11, 12, గౌతమికి రిజర్వేషన్లు లేవు. కోకనాడ ఎక్స్‌ప్రెస్ వెయిటింగ్ లిస్ట్ 180 దాటింది. గరీబ్‌రథ్‌కు 10న అసలు రిజర్వేషన్లు లేవు. 11న 300, 12న 295 వెయిటింగ్ లిస్టు ఉంది. కోణార్క్‌కి 12 వరకు రిజర్వేషన్లు అయిపోయాయి.

## ఎన్నికల కోసం ఆర్టీసీ బస్సులు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ నుంచి రాష్ట్రానికి తరలివచ్చే ఓటర్ల కోసం ఆర్టీసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఈనెల 9వ తేదీ నుంచి సికింద్రాబాద్-హైదరాబాద్ ప్రాంతాల నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు ఈ స్పెషల్ సర్వీసులు ప్రారంభమవుతున్నాయి. ముందుగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఓటర్లను ఇక్కడకు తీసుకురానున్నారు. 13న పోలింగ్ ముగిసిన తర్వాత కూడా మరో రెండు, మూడు రోజులు ఈ ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ స్పెషల్ సర్వీసులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తున్నారు. హైదరాబాద్‌కు రెగ్యులర్‌గా నడిచే సర్వీసులకు ఈ స్పెషల్ సర్వీసులు అదనం కానున్నాయి. స్పెషల్ సర్వీసులకు టిక్కెట్ ధరలు సాధారణంగానే ఉంటాయని, అదనపు చార్జీలు వసూలు చేయట్లేదని ఆర్టీసీ డీఎం షబ్నం తెలిపారు.

### ప్రత్యేక బస్సుల ఏర్పాటు

వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు హైదరాబాద్ కేంద్రంగా ఉన్న తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ సహా వివిధ అసోసియేషన్లు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశాయి. పిఠాపురంలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పోటీ చేస్తున్న నేపథ్యంలో ఐటీతో వివిధ సంస్థల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న ఉద్యోగులు తమ సొంత ఖర్చులతో కార్లు, ఇతర వాహనాలను ఓటు వేసేందుకు వచ్చే ఉద్యోగస్తుల కోసం ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే వీరితో వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసుకుని సమాచారాన్ని పంచుకుంటున్నారు.

### ప్రైవేటు బస్సుల చార్జీలు భారీగా పెంపు

రైళ్లల్లో రిజర్వేషన్లు ఫుల్ కావడంతో ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు బస్సు చార్జీలను భారీగా పెంచేశారు. గతంలో రూ.750 నుంచి రూ.1,000 వరకు ఉన్న చార్జీలు ఇప్పుడు రూ.2,100 నుంచి రూ.3 వేల వరకూ పెరిగాయి. ఈ ధరల్లో కూడా టిక్కెట్‌లు అందుబాటులో ఉండని పరిస్థితి ఉంది. హైదరాబాదు నుంచి రాజమహేంద్రవరానికి సాధారణ రోజుల్లో రూ.3,500 ఉన్న విమాన టిక్కెట్ ధర 10,11,12 తేదీల్లో బుధవారం సాయంత్రానికి రూ.7,900 నుంచి రూ.9,000 వరకూ ఉన్నాయి. ఇవి మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రైళ్లు, బస్సుల్లో తిరుగు ప్రయాణానికి టిక్కెట్లు అందుబాటులో లేకపోవడంతో ఎక్కువ మంది సొంత వాహనాలపై వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. రెండు, మూడు కుటుంబాలు కలిసి ఒకే వాహనంలో వచ్చే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పోలింగ్ రోజున మాత్రం రిజర్వేషన్లు ఖాళీ ఉండడం గమనార్హం. ఉమ్మడి జిల్లాల్లోని ముఖ్యంగా సామర్లకోట, కాకినాడ, రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్‌కి 13, 14 తేదీల్లో విపరీతమైన రద్దీ ఉంది.

### వలస ఓటర్లపై ప్రత్యేక దృష్టి

ప్రస్తుత ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు, వైసీపీ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొని ఉండడంతో అభ్యర్థుల విజయాన్ని ప్రభావితం చేయడంలో వలస ఓటర్లు కీలకం కానున్నారు. దీంతో వలస ఓటర్లపై దృష్టి సారించిన అభ్యర్థులు తమకు అనుకూలమైన ఓటర్లను కూడగట్టే ప్రయత్నాలు చేపట్టారు. ఉభయ గోదావరి జిల్లాల నుంచి తెలంగాణలోని హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ ప్రాంతాలకు జీవనోపాధికి వలస వెళ్లిన వారు ఉన్నారు. సికింద్రాబాద్, హైదరాబాద్‌ల్లో అధికంగా ఉంటున్నారు. టిఫిన్ సైకిళ్లు, హోటళ్లు, ఇళ్లల్లో పనులు, అపార్టుమెంట్లలో, భవన నిర్మాణ కార్మికులు, చిన్న ఉద్యోగాలు చేస్తూ ఎక్కువ మంది జీవిస్తున్నారు. మరికొందరు వ్యాపారాలు చేస్తున్నారు. ఈ వలస ఓటర్లను రప్పించే ప్రయత్నాలు ఆయా నియోజకవర్గాల అభ్యర్థులు ముమ్మరం చేశారు. సామాన్య ఓటర్లకు ప్రత్యేక బస్సులు, ప్యాకేజీలు సిద్ధం చేస్తున్నారు. అక్కడి నుంచి వచ్చే ఓటరుకు బస్సు చార్జీలు చెల్లిస్తున్నట్టు సమాచారం. ఉభయ గోదావరి జిల్లాల్లోని ఒక్కో నియోజకవర్గంలో 8వేల మందికిపైగా వలస ఓటర్లు తెలంగాణలో ఉండడంతో వారి ఓట్లు అభ్యర్థి గెలుపుకు కీలకమయ్యే అవకాశం గెలిపిస్తుంది. దీంతో ఆయా పార్టీలు సానుకూల ఓటర్లను ఓటింగ్‌కు రప్పించే చర్యలు చేపట్టారు.



### నెల కిందటే ప్లాన్ చేసుకున్నా...

నా పేరు వంశీ.. మాది అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం.. నేను బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నా.. నెల కిందటే ఎన్నికలకు వచ్చేందుకు ప్లానింగ్ చేసుకున్నా.. అందుకే ముందస్తుగా రిజర్వేషన్ చేయించుకున్నా.. నేను బుధవారం రావులపాలెం వచ్చేశా.. నాతో పాటు రాజమహేంద్రవరం, తునికి చెందిన స్నేహితులు ఉన్నారు.. 12వ తేదీకి వచ్చేందుకు ప్లానింగ్ చేసుకున్నారు. అయితే వారికి రిజర్వేషన్ లేదు.. ఎలా వస్తారో చూడాలి మరి.

- గంగిదేశి వంశీ మణికంఠ, రావులపాలెం



చెత్త ఎక్కడిదో : ఇటీవల అభివృద్ధి చేశామని చెబుతున్న కంబాల చెరువు పార్కులో ఇలా...



# ఇదేనా అభివృద్ధి!

- గంట వర్షానికే నీట మునిగిన రాజమండ్రి
- వైసీపీ చేసిన షోతో నగరవాసుల ఇక్కట్లు

రాజమహేంద్రవరం సిటీ, మే 8 : అభివృద్ధి అంటే భరత్.. ఇవీ గతంలో రాజమహేంద్రవరాన సందుసందునా కనిపించే బోర్డులు.. అయితే ఆ అభివృద్ధి ఏంటో మంగళవారం మధ్యాహ్నం కురిసిన ఒక గంట భారీ వర్షానికే తేలిపోయింది. ఎందుకంటే ఆ వర్షానికి నగరం మంతా జలమయమైపోయింది.. ఎన్నడూ లేనిది ఏకంగా ఒక కారే కొట్టుకుపోయింది. అభివృద్ధి పేరుతో షో చేయడంతో నగరంలో దాదాపు అన్ని ప్రాంతాలు నీటమునిగాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గతంలో కొన్ని పాంతాలు మాత్రమే నీట మునిగేవి.. అయితే వైసీపీ ఎంపీ భరత్ చేశానని చెప్పుకుంటున్న అభివృద్ధికి నగరమంతా జలమయమైంది. దీంతో చెత్త పెద్ద ఎత్తున రోడ్డెక్కింది. నగర పారిశుధ్య కార్మికులకు పోస్టల్ బ్యాలెట్ సెంటర్లలో డ్యూటీలు వేయడంతో కార్పొరేషన్ పారిశుధ్య విభాగం అధికారులు అదనంగా 50 మంది కూలీలను పెట్టి నగరంలో కృష్ణనగర్, తుమ్మలావ, రామచంద్రరావుపేట, కంబాలచెరువు, టీటీడీ రోడ్డు, వైజంక్షన్, హైటెక్ బస్టాండ్, కోరుకొండ రోడ్డు, స్వతంత్ర హాస్పటల్ రోడ్డు, దానవాయిపేట, ప్రకాష్ నగర్, తిలక్‌రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, ఫారెస్ట్ కల్యాణ మండపం రోడ్డు, లలితనగర్ శ్రీరామ్ నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు, చెత్త తొలగింపు పనులు ,రోడ్డును శుభ్రం చేయించే పనులు చేయిస్తున్నారు. ఆయా పనులను శానిటరీ సూపర్‌వైజర్ ఇంద్రగంటి శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు. నగరంలో పలు ప్రాంతాల్లో కూలిన చెట్లు సంబంధిత శాఖ అధికారులు తొలగించాలి.దీంతో చెట్ల తొలగింపు పనులు ఆలస్యం అవుతున్నాయి.

### అభివృద్ధికి అర్థం ఇదేనా భరత్‌రామ్..



రాజమహేంద్రవరాన్ని అభివృద్ధి చేశానని చెప్పుకుంటన్న భరత్ రామ్ మాటలకు అర్థం నిన్నటిరోజు కురిసిన వర్షంతో ప్రజలందరికి పూర్తిగా అర్థమైంది. నగరంలో అనాలోచితంగా పనులు చేస్తున్నారని.. అభివృద్ధి కాదు సుందరీకరణ మాత్రమేనని పదేపదే చెబుతూనే ఉన్నాం. గొప్పగా అభివృద్ధి చేశామని డబ్బాకొట్టిన భరత్ రామ్ మంగళవారం వర్షానికి ప్రజలు పడిన ఇబ్బందులు చూసి సిగ్గుపడాలి.

- ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎమ్మెల్సీ

### వైసీపీ అభివృద్ధి తేలిపోయింది..



రాజమహేంద్రవరంలో మంగళవారం కురిసిన వర్షం దెబ్బకు తెలిసింది నగరంలో వైసీపీ చేసిన అభివృద్ధి ఏమిటో..రాజమహేంద్రవరం పట్టణాన్ని అభివృద్ధి చేసేశామని ఏవో గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ నేతలు ఇకనైనా కళ్లు తెరవాలి. ఎన్నడూ లేనిది నగరం నీట మునిగింది. నాలుగు రాళ్లు వేసి నాలుగు లైట్లు పెట్టి అభివృద్ధి చేసేశామని గొప్పలు చెప్పుకునే వైసీపీ పాలకుల డొల్లతనం నిన్నటిరోజున బయటపడింది.- గన్నికృష్ణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## ఓటుకు రూ.2500

రాజమహేంద్రవరంలో వైసీపీ నాయకుల పంపకాలు

6

## నల్లజర్లలో వైసీపీ కవ్వింపు చర్యలు

టీడీపీ నాయకుడిపై దాడి

కేసు పెట్టిన మంత్రి వనిత

- మెయిన్‌లో

## ఉద్యోగుల ఓట్లు గల్లంతు

7

# జనంతోనే జీవిస్తా..

రాజమహేంద్రవరం రూరల్ కూటమి అభ్యర్థి

## గోరంట్ల బుచ్చయ్యచౌదరి



కుటుంబీకులతో కలిసి టిఫిన్ చేస్తున్న బుచ్చయ్యచౌదరి




మరో 4 రోజుల్లో ఎన్నికలు.. అయినా ఎక్కడా టెన్షన్ లేదు.. రోజూ ఎలా ఉంటుందో అలాగే ఉంది.. ఎన్నికల సమయం కావడంతో జనం ఎక్కువగా ఉన్నారంతే.. ఆంధ్రజ్యోతి అభ్యర్థితో ఒక రోజు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ఇదీ సీనియర్ నాయకుడు, రాజమహేంద్రవరం రూరల్ అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి నివాసం వద్ద కనిపించిన పరిస్థితి.. ఉదయమే 5 గంటలకు లేచిన ఆయన దినచర్య ఆంధ్రజ్యోతి పత్రిక చదడంతో ఆరంభమైంది.. రాత్రి 10.30 గంటల వరకూ బిజీబిజీగానే ఉన్నారు.. అయినా మధ్యాహ్నం.. రాత్రి కూడా ఇంటి వద్దనే భోజనం.. సమయం కేటాయించుకుని మరీ భోజనం చేశారు. ఎందుకంటే ఆరోగ్యమే మహాభాగ్యం అనేది ఆయన నినాదం. ఉదయం ఇంటి వద్ద టెన్షన్ వాతావరణం లేకపోవడానికి కారణం ఇదే అని చెబుతున్నారు. అనంతరం ఆయనతో మాట్లాడగా ఎన్‌టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చా.. ఈ జిల్లాలో చూస్తే నేనే సీనియర్ నాయకుడిని.. ఇప్పటికి 10 సార్లు ఎమ్మెల్యేగా పోటీపడ్డా.. అంటే సుమారు 50 ఏళ్లుగా జనంతోనే ఉన్నా.. చివరి వరకూ జనంతో ఉండాలన్నదే నా ఆశ..! అందుకే 70వ పడి దాటినా పోటీపడుతున్నా.. నా భార్య.. కుటుంబీకుల సహకారమే నన్ను ముందుకు నడిపిస్తుందని చెప్పుకొచ్చారాయన.. - వివరాలు 7లో

# పోస్టల్ బ్యాలెట్ ఓటుకు పోటెత్తారు..

రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి/గోపాలపురం, మే 8 :జిల్లాలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునేందుకు పోటీపడ్డారు. గతంలో ఎన్నడూ లేనంతా స్పందించారు. జిల్లాలో బుధవారం మూడో రోజు పోలింగ్ జరిగింది. పోలీసులు, సచివాలయ ఉద్యోగులు, ఇరిగేషన్, ఉపాధ్యాయులు ఇతర ఎన్నికల డ్యూటీలో ఉన్న వారు కూడా ఓటు వినియోగించుకున్నారు. రాజమహేంద్రవరం సిటీలో ఇప్పటి వరకూ 4257 మంది, రాజమహేంద్రవరం రూరల్ 2519, రాజానగరం 1561 మంది ఓటు వినియోగించుకున్నారు. అనపర్తి 2025, కొవ్వూరు 1252, నిడదవోలు 2458, గోపాలపురం 2649 ఓటేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వెళ్లిన గోపాలపురం మండలం సంజీవపురం గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ మడకం గంగారత్నం ఓటు వేసేందుకు లైన్‌లో నిలబడి అమాంతం కుప్పకూలిపోయారు. హుటాహుటిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేఎల్.శివజ్యోతి సొమ్మసిల్లిపడిన మహిళ వద్దకు వచ్చి తన వాహనంలో సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. చికిత్స పొందిన అనంతరం ఆమె మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు ఎక్కువ మంది రావడంతో నాలుగు లైన్లు కిక్కిరిసిపోయాయని అన్నారు.షుగర్‌తో బాధపడుతున్న తాను ఉక్కబోతకు గురై సొమ్మసిల్లి ప డిపోయానన్నారు.



పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వచ్చి పడిపోయిన వృద్ధురాలికి ఆసుపత్రిలో చికిత్స



## బూత్ క్యాప్చరింగ్‌కు పాల్పడితే జైలుకే

పెద్దాపురం, మే 8: ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాన్ని స్వాధీనం చేసుకోవడం అధికారులను బెదిరించి బ్యాలెట్ పేపర్లు, ఈవీఎంలు స్వాధీనం చేసుకోవడాన్ని బూత్ క్యాప్చరింగ్ అంటారు. ఈవీఎంలు ధ్వంసం చేయడం, విరగ్గొట్టడం, ఎన్నికల గుర్తులపై సిరా పొయ్యడం, వంటి విధానాలు ఇందులో భాగమే. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను భయపెట్టడం, పోలింగ్‌ను అడ్డుకోవడం నేరం. ప్రభుత్వ సిబ్బంది ఇలాంటివి చేస్తే ఐపీసీ 1951 సెక్షన్ 135 ఏ, 135 ప్రకారం మూడు నుంచి ఐదు సంవత్సరాలు జైలుశిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. ఇతరులు అయితే ఒకటి నుంచి మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తారు.

## రోజుకు 27 పైసలు

### ఓటు హక్కును అమ్ముకునే వారు ఈ లెక్కలు చూడాలి

సామర్లకోట, మే 8: ఈ నెల 13న జరుగనున్న సాధారణ ఎన్నికలలో ఓటు హక్కును అమ్ముకునే వారు ఒకసారి ఆలోచించాలి. మన భవిష్యత్తుకు బాటలు వేసే ఆదర్శ ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ఉపయోగించాల్సిన ఓటును అమ్ముకొని దుర్వినియోగం చేస్తే ఐదేళ్లు కష్టాలు ఎదుర్కోవాల్సిందే. పదికో పరక్కో ఓటును అమ్ముకుని అనర్హులకు ఓటు ఆయుధాన్ని అందించవద్దు. మనం వేసే ఓటు ఐదేళ్లు సుస్థిర ప్రభుత్వం అందరి సంక్షేమం కాంక్షించే విధంగా ఉండాలి. ఓటుకు రాజకీయ పార్టీలు ఇచ్చే మొత్తం ఐదేళ్లకూ లెక్కిస్తే రోజుకు ఎంతవుతుందో ఒక్కసారి గమనించాలి.

**ఏడాదికి 365 రోజుల చొప్పున ఐదేళ్లకు 1825 రోజులు..**

**ఓటుకు వారు ఇచ్చే మొత్తం రోజువారీ లెక్కిస్తే..**

రూ. 500 ఇస్తే రోజుకు రూ. 0.27 పైసలు అవుతుంది. రూ.1000 ఇస్తే రోజుకు రూ. 0.56 పైసలు, రూ. 1,500 ఇస్తే రోజుకు రూ.0.82 పైసలు, రూ. 2,000 ఇస్తే రోజుకు రూ.1.10 పైసలు అవుతుంది. రూ. 2,500 ఇస్తే రోజుకు రూ. 1.37 పైసలు మాత్రమే మనకు వస్తుంది. ఒకవేళ రూ. 3,000 ఇస్తే రోజుకు రూ.1.65 పైసలు మనకు ఇచ్చినట్లు.. మరి రూ. 4,000 ఇచ్చారనుకోండి రోజుకు రూ. 2.20 పైసలు అవుతుంది. రూ. 5,000 ఇస్తే రోజుకు రూ. 2.74 పైసలు మాత్రమే నాయకుడు మనకు ఇచ్చినట్లు.. చూసారా మన విలువ పైసలతో సమానం అన్నమాట..

బందారుతో వెంకటేశ్వరరావు



## కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఎన్ఆర్ఐ ప్రచారం

ఆలమూరు, మే 8: కూటమి అభ్యర్థుల విజయం కోసం ఎన్ఆర్ఐలు రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన రాయుడు వెంకటేశ్వరరావు ఉద్యోగరీత్యా బహ్రెయిన్‌లో స్థిరపడ్డారు. జనసేన కన్వీనర్‌గా ఉన్న ఆయన ఇక్కడకు వచ్చి రెండు నెలలుగా రాష్ట్రంలో కూటమి అభ్యర్థుల విజయం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. సొంత నియోజకవర్గమైన కొత్తపేటలో టీడీపీ అభ్యర్థి బండారు సత్యానందరావు, పిఠాపురంలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్, రాజమహేంద్రవరం లోక్‌సభ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఇటీవల విజయవాడలో జరిగిన ఎన్ఆర్ఐల సమావేశంలోనూ పాల్గొన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్ పిలుపునకు స్పందించి కూటమి అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి చేస్తున్నట్టు రాయుడు వెంకటేశ్వరరావు 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి చెప్పారు.



- ఓటుకు వైసీపీ రేటు రూ.2,500
- కొన్ని చోట్ల రూ.3 నుంచి 4వేలు కూడా
- వీధుల్లో పంపిణీ మొదలైంది..
- అంతా బహిరంగమే
- జనంలో పట్టులేకపోవడంతో డబ్బుపై ఆధారపడిన వైసీపీ
- పగలు, రాత్రి పంపిణీ పనిలోనే నాయకులు

ఓ వైపు సర్వేలు.. మరోవైపు జననాడి.. కూటమి విజయ ప్రభంజనం తప్పదని స్పష్టం చేస్తుండడంతో వైసీపీ పెద్ద సంఖ్యలో ఓట్ల కొనుగోలుపై ఆధారపడింది. పోటీలో ఉన్న వైసీపీ అభ్యర్థులు లెక్కల నుంచి తప్పించిన కోట్లాది రూపాయల నల్లధనాన్ని ప్రజలకు పంచేస్తున్నారు. ద్వితీయ శ్రేణి నాయకులు రోజుకు రాజమహేంద్రవరం సిటీలో కొన్ని వార్డులను ఎంచుకొని పగలూ, రాత్రీ అదే పనిమీద ఉంటున్నారు. వార్డుల్లో బహిరంగంగానే ఇదంతా జరుగుతున్నా యంత్రాంగం పసిగట్టలేకపోవడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి..

# పంచేస్తున్నారు!




## ఓట్ల కొనుగోలు మొదలుపెట్టిన వైసీపీ

## రాజమహేంద్రవరం సిటీలో నగదు పంపిణీ

రాజమహేంద్రవరం, మే 8(ఆంధ్రజ్యోతి):

వీధుల్లోని వైసీపీ నాయకులకు నగదు పంపిణీ కార్యక్రమాన్ని వైసీపీ పెద్దలు అప్పగించారు. ఇప్పటికే రాజమహేంద్రవరం కార్పొరేషన్‌లో కొన్ని వార్డుల్లో పంపిణీ పూర్తయినట్లు తెలుస్తోంది. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కుక్కర్లు, ఫ్యాన్లు, వంటసామగ్రి, డిన్నర్ సెట్లు, హాట్‌ప్యాక్‌లను వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలకు పంపిణీ చేశారు. మహిళా దినోత్సవరం, ఉగాది, శ్రీరామనవమిని చూపి వేలాది చీరలను విచ్చలవిడిగా ఇచ్చేశారు. ఇప్పుడు వీధుల్లో పంపకాలను మొదలు పెట్టారు. రెండు రోజుల నుంచీ ఈ తంతు నడుస్తోంది. బుధవారం రాజమహేంద్రవరంలోని క్వారీ మార్కెట్ ఏరియా, మల్లికార్జుననగర్, నారాయణపురం, పీఎల్‌పురం, ఇన్నీసుపేట, తాడితోట తదితర చోట్ల ఓటుకు రూ.2500 చొప్పున వైసీపీ పంచిపెట్టింది. వైసీపీకి చెందిన కార్యకర్తలు ఆయా ఇళ్లకు వెళ్లి ఓటరు స్లిప్పులు, ఓటరు కార్డు పరిశీలించి, ఫోన్ నంబరుతో సహా ఓటరు వివరాలను నమోదు చేసుకొని ఓటుకు రూ.2,500 ఇచ్చారు. ఒకే ఇంట్లో ముగ్గురు ఓటర్లు ఉన్నా రూ.10 వేలు ముట్టజెప్పారు. డబ్బులు ఇస్తున్నాం కాబట్టి ఓటు తమకే వేయాలని చెప్పారు. తమను కచ్చితంగా తిరస్కరిస్తారనే అనుమానం ఉన్నచోట్ల ఓటుకు రూ.3వేల నుంచి రూ.4వేల వరకూ చేతిలో పెట్టారు. డబ్బులతోపాటు వైసీపీ కరపత్రాలు, బ్యాలెట్ నమూనాలను అందజేస్తున్నారు.




ఎన్నికల షెడ్యూల్‌కి ముందు నుంచే ఆయా వార్డుల్లోని వైసీపీ నాయకుల ఇళ్లకు పెద్ద మొత్తంలో డబ్బులు చేర్చినట్లు తెలుస్తోంది. ఉదాహరణకు ఒక వార్డులోని 20 వీధులు ఉంటే రెండు, మూడు వీధులకు కలిపి ఒక వైసీపీ కార్యకర్త ఇంటి వద్ద డబ్బు ఉంచారు. ఇలా కోట్లాది రూపాయలను చేరవేశారు. ఆ డబ్బును ఓటర్లకు ఇచ్చే బాధ్యత ఆ వీధిలోని

### వైసీపీ నేతల ఇళ్లల్లో డబ్బు

ఇద్దరు ముగ్గురు వైసీపీ కార్యకర్తలకు అప్పగించారు. నెల క్రితమే వైసీపీ కార్యకర్తల ఇళ్లకు డబ్బులు పంపించే తతంగం నడిచింది. అయితే, పోలింగ్ తేదీకి వారం ముందు నుంచీ మాత్రమే ఓటర్లకు డబ్బులు ఇవ్వాలని నిర్ణయించడంతో సోమవారం నుంచి ఓట్ల కొనుగోలును షురూ చేశారు. డబ్బులు పంపిణీ అయిన తర్వాత ఆయా ఓటర్లకు ఫోన్లు చేసి 'ఫ్యాను అందిందా?' అంటూ ఆరా తీస్తున్నారని చెబుతున్నారు. ఎవరైనా తమకు డబ్బు అందలేదని చెబితే వారి వివరాలను నమోదు చేసుకుంటున్నారు. వైసీపీ నాయకులు వలంటీర్ల ద్వారా ముందే సమాచారాన్ని సేకరించి క్రోడీకరించుకొని లిస్టులు తయారు చేశారు. ఆ లిస్టుల ప్రకారం డబ్బుల పంపిణీ జరుగుతోందని సమాచారం. నియోజకవర్గాల పరిధిలో ఫోన్ నంబరుతోసహా ప్రతి ఓటరు వివరాలు వైసీపీ నాయకుల చేతుల్లో ఉన్నాయి. వైసీపీ డబ్బు పంపిణీకి ఎక్కువగా పేదలు, మధ్య తరగతి ప్రజానీకం నివాసం ఉండే ఏరియాలను ఎంచుకుంది. అక్కడ ముందుగా డబ్బులు పంచుతున్నారు. తర్వాత మిగతా ప్రాంతాలకు వెళుతున్నారు. ఉదాహరణకు నారాయణపురం వాంబే కాలనీ, ఆ చుట్టుపక్కల మంగళవారం వైసీపీ ఓట్ల కొనుగోలుకు డబ్బులు పంపిణీ చేసింది. రెండు రోజుల్లో మిగతా ఇళ్లకు డబ్బులు వస్తాయని ఆ సమయంలో వైసీపీ నాయకులు చెప్పారు. దీంతో ఆ వార్డుల్లోని ప్రజలు ఓటరు స్లిప్పులతో ఎదురు చూస్తున్నారు.

## ఓటుకు రూ.1500

### రౌతులపూడి మండలంలో పంపిణీ

రౌతులపూడి, మే 8: వైసీపీ ఓటర్లకు డబ్బు పంపకం మొదలుపెట్టింది. ఒక్క ఓటుకు రూ.1500 వందలు ఇస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఎ.మల్లవరం, లచ్చిరెడ్డిపాలెం, గుమ్మరేగులతో పాటు కొన్ని గ్రామాల్లో ఇప్పటికే డబ్బులు పంచారు. సొమ్ములును బూత్ ఏజెంట్, బూత్ కన్వీనర్, రాజీనామా చేసిన వలంటీర్, అభ్యర్థి నియమించుకున్న ప్రతినిధితో పాటు పంచుతున్నారు. మిగిలిన గ్రామాల్లో రెండు రోజుల్లో పంచడానికి వైసీపీ నాయకులు ప్రణాళిక రచిస్తున్నారు.



## మద్యం డంప్

కొత్తపల్లి, మే 8: కొత్తపల్లి మండల తీరప్రాంతాల్లో అక్రమంగా మద్యం స్టాక్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అధికార పార్టీకి చెందిన పలువురు హేచరీల్లో గుట్టుచప్పుడు కాకుండా భారీ స్థాయిలో మద్యాన్ని డంప్ చేసినట్టు తెలిసింది. ఒక పక్క రేయింబవళ్లు మండలంలో ప్రధాన సెంటర్లో చెకింగ్ పాయింట్లు ఏర్పాటు చేసినప్పటికీ తీర ప్రాంతం గుండా హేచరీల గొడౌన్‌లో భారీగా మద్యాన్ని నిల్వ చేయడం గమనార్హం.


## తికమక 'బ్యాలెట్'

గోపాలపురం, మే 8: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల్లో పని చేసే సిబ్బందికి ఓటు ఎక్కడ వేయాలో మూడు రోజుల పాటు అర్థం కాక తికమకపడ్డారు. ఈ నెల 6వ తేదీ మొదటి రోజు బీఆర్ అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాలలో, రెండో రోజు తహశీల్దార్ కార్యాలయంలో, మూడో రోజు బీఆర్ అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. అయితే తమ ఓటు హక్కు ఎక్కడ వినియోగించుకోవాలో అర్థం కాక పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు తికమకపడ్డారు. దీంతో తమ ఓటు ఎన్నికల్లో వినియోగించుకోలేమనే గందరగోళంలో ఉద్యోగులు ఉన్నారు. ఈసారి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ అర్థం కాని పరిస్థితుల్లో ముగిసింది.



## మందుబాబుల పాట్లు

పి.గన్నవరం, మే 8: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం అమ్మకాలపై ఎన్నికల కమిషన్ రోజువారీ అమ్మకాలపై కొన్ని మార్గదర్శకాలను విధించింది. దీంతో నిబంధనలు ప్రకారం కొన్ని షాపుల్లో సాయంకాలం లోపులోనే అమ్మకాలు పూర్తవుతున్నాయి. దీంతో మద్యం కోసం మందుబాబులు పాట్లు పడుతున్నారు. ఈ క్రమంలోనే పి.గన్నవరంలో బుధవారం మూడు షాపుల్లో ఉండగా రెండు షాపుల్లో అమ్మకాలు పూర్తికాగా ఉన్న షాపుపై మద్యం కోసం మందుబాబులు ఎగబడ్డారు. స్థానికులు సైతం ఆ షాపు వద్ద సందడిని ఆసక్తిగా తిలకించారు. గత మూడు రోజులుగా వైసీపీ అభ్యర్థి డబ్బులు పంచడంతో మందు షాపులు కళకళలాడుతున్నాయని స్థానికులు చెప్పుకుంటున్నారు.



కారం బాపన్నదొర



చోడి మల్లికార్జునుడు




రత్నాబాయి




గొర్లె ప్రకాశరావు



చిన్నం జోగారావు



శీతంశెట్టి



చిన్నం బాబూరమేష్




# తీర్పులో ప్రత్యేకం

## అభ్యర్థుల కన్నా పార్టీ ఇమేజే కీలకం

(రంపచోదవరం):

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ఏకైక ఎస్టీ రిజర్వుడు నియోజకర్గం రంపచోడవరం. తొలుత భద్రాచలం ద్విసభ్య నియోజకవర్గం గానూ, తర్వాత ఎల్లవరం గానూ ప్రస్తుతం రంపచోడవరంగానూ మారింది. రాష్ట్రంలో వీచే ప్రతికూల, అనుకూల పవనాలకు సంబంధం లేకుండానే ఇక్కడి ఓటర్లు చెప్పే తీర్పు ప్రత్యేకం! ఓటర్ల మనోగతం పూర్తిగా తెలిసిన రాజకీయ పార్టీలు దీనిపై స్థిరమైన అభిప్రాయంతోనే ఉంటున్నాయి. అభ్యర్థులతో సంబంధం లేకుండానే పూర్తిగా పార్టీ ఇమేజీతోనే ఎన్నికలు సాగే నియోజకవర్గంగా రంపచోడవరాన్ని చెప్పుకోవచ్చు.

### 15 ఎన్నికల్లో..

ఇంత వరకు జరిగిన 15 ఎన్నికలను గమనిస్తే.. 1952లో కిసాన్ మజ్దూర్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలు, 1955లో కమ్యూనిస్టు పార్టీకి పట్టం కట్టారు. ఈ రెండు దఫాల్లో అప్పట్లో తూర్పుగోదావరి పరిధిలోనే భద్రాచలం ఉండడంతో ఆ పేరుతోనే ఈ నియోజకవర్గం కొనసాగింది. ఇద్దరు సభ్యుల నియోజకవర్గంగా ఒక గిరిజనుడిని, మరో గిరిజనేతరుడిని ఎన్నుకోవాల్సి వచ్చేది. ఈ రెండు ఎన్నికల్లోనూ ఇద్దరు సభ్యుల్నీ క్రాస్ ఓటింగ్ లేకుండా ఒకే పార్టీ నుంచి ఎన్నుకోవడం విశేషం. వ్యక్తుల కంటే పార్టీలకే ఇక్కడి ప్రజల ప్రాధాన్యత అన్నది ఆదిలోనే రుజువు చేశారు. తర్వాత 1962లో జరిగిన పునర్విభజనలో ఎల్లవరం ప్రత్యేకంగా ఆవిర్భవించడంతో అప్పటి ఎన్నికల్లో ఇక్కడి ఓటర్లు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. నాటి నుంచి 1978 వరకూ వరుసగా ఐదుసార్లు కాంగ్రెస్‌నే గెలిపించారు.




కోసూరి కాశీవిశ్వనాథ్



వంతల రాజేశ్వరి



నాగులాపల్లి ధనలక్ష్మి






ఏజెన్సీలో అందమైన దృశ్యాలు

భూపతిపాలెం రిజర్వాయర్..





### టీడీపీకి కంచుకోట

1983 ఎన్నికల్లో ఇప్పటి మాదిరిగా ఎటువంటి ప్రచార మాధ్యమాలు లేకపోయినా ఎవరూ ఊహించని రీతిలో ఇక్కడ ఓటర్లు దివంగత ఎన్టీరామారావు పార్టీగా తెలుగుదేశానికి పట్టం కట్టారు. ఇప్పటికంటే దారుణమైన భౌగోళిక పరిస్థితులలో, సరైన మౌలిక సదుపాయాలు, సమాచారం వ్యవస్థ లేని రోజుల్లోనే తెలుగుదేశం లోతట్టు గిరిజన ప్రాంతాలకు చేరిపోయింది. అప్పటి నుంచి 2004 ఎన్నికల వరకూ జరిగిన ఆరు ఎన్నికల్లో తెలుగుదేశానికి ఏజెన్సీలో ఢోకా లేకుండా పోయింది. వరుస హ్యాట్రిక్ విజయాలు టీడీపీకి ఇక్కడ స్థిరమైన స్థానాన్ని కల్పించాయి. ఆ పరంపరలో ఈ స్థానం తెలుగుదేశానికి డబుల్ హ్యాట్రిక్‌ను తెచ్చిపెట్టగా ఒక శీతంశెట్టి వెంకటేశ్వరరావుకు హ్యాట్రిక్‌ను తెచ్చిపెట్టింది. 2004 ఎన్నికల్లో రాష్ట్రంలోనూ, దేశంలోనూ కాంగ్రెస్ గాలి వీచినా కూడా కొత్త అభ్యర్థి చిన్నం బాబూ రమేష్‌ను బరిలోకి దించి కూడా తెలుగుదేశమే ఈ స్థానాన్ని కైవసం చేసుకుంది.

### 2009 నుంచి పరిస్థితిలో మార్పు

2009 ఎన్నికల్లో ఊహించని రీతిలో తెలుగుదేశం పరాజయాన్ని చూసింది. కాంగ్రెస్ తరపున కోసూరి కాశీ విశ్వనాథ్ ఆ ఎన్నికల్లో విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ ఈ స్థానాన్ని కోల్పోగా రాష్ట్రమంతా తెలుగుదేశం విజయం సాధించినా ఇక్కడ మాత్రం రెండోమారు కూడా దేశం పరాజయాన్ని నమోదు చేసుకుంది. వైసీపీ అభ్యర్థిగా అనంత ఉదయభాస్కర్ బరిలోకి దిగగా ఆయన నామినేషను తిరస్కరణకు గురైతే ఊహించని రీతిలో ప్రత్యామ్నాయంగా తెరపైకి వచ్చిన వంతల రాజేశ్వరితోనే వైసీపీ విజయం సాధించింది. కాగా ఎన్నికలు గడిచిన మూడేళ్లకు రాజేశ్వరి ఊహించని రీతిలో తెలుగుదేశం కండువా కప్పుకుని వైసీపీకి ఝలక్ ఇచ్చారు. దీంతో 2019 ఎన్నికల్లో ఆమెనే తెలుగుదేశం నుంచి పోటీ చేయగా నాగులాపల్లి ధనలక్ష్మి అనే ఉపాధ్యాయురాలు వైసీపీ తరపున బరిలో దిగి విజయం సాధించారు. ఇపుడు కూడా వైసీపీ నుంచి ధనలక్ష్మే బరిలో ఉండగా తెలుగుదేశం కొత్త అభ్యర్థిగా అంగన్‌వాడీ టీచర్ అయిన మిరియాల శిరీషాదేవిని బరిలోకి దించింది. వీరితో పాటు సీపీఎం తరపు నుంచి లోతా రామారావు బరిలో ఉన్నారు.

### 1952 నుంచి 2019 వరకు ఎవరు ఏ పార్టీ నుంచి విజేతగా నిలిచారో సమగ్ర వివరాలు

| సంవత్సరం | విజేత | పార్టీ |
|---|---|---|
| 1952 | కారం బాపన్నదొర(ఎస్టీ) | కిసాన్ మజ్దూర్ పార్టీ |
| | వై.వెంకటేశ్వరరావు | కిసాన్ మజ్దూర్ పార్టీ |
| 1955 | శ్యామల సీతారామయ్య(ఎస్టీ) | కమ్యూనిస్టు పార్టీ |
| | మహ్మద్ తహశీల్ | కమ్యూనిస్టు |
| 1962 | చోడి మల్లికార్జునుడు | కాంగ్రెస్ |
| 1967 | చోడి మల్లిఖార్జునుడు | కాంగ్రెస్ |
| 1972 | టి.రత్నాబాయి | కాంగ్రెస్ |
| 1978 | గొర్లె ప్రకాశరావు | కాంగ్రెస్ |
| 1983 | చిన్నం జోగారావు | టీడీపీ |
| 1985 | చిన్నం జోగారావు | టీడీపీ |
| 1989 | శీతంశెట్టి వెంకటేశ్వరరావు | టీడీపీ |
| 1994 | శీతంశెట్టి వెంకటేశ్వరరావు | టీడీపీ |
| 1999 | శీతంశెట్టి వెంకటేశ్వరరావు | టీడీపీ |
| 2004 | చిన్నం బాబూరమేష్ | టీడీపీ |
| 2009 | కోసూరి కాశీవిశ్వనాథ్ | కాంగ్రెస్ |
| 2014 | వంతల రాజేశ్వరి | వైసీపీ |
| 2019 | నాగులాపల్లి ధనలక్ష్మి | వైసీపీ |

# జిల్లాలో 1577 పోలింగ్ కేంద్రాలు

- మార్గదర్శకాలకు అనుగుణంగా లెక్కింపునకు ఏర్పాట్లు
- పోలింగ్‌బూత్‌ల వారీగా భద్రతకు సిబ్బంది నియామకం
- జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత, ఎస్పీ జగదీష్
- ఎన్నికల పరిశీలకులతో సమీక్షా సమావేశం


సమీక్షాసమావేశంలో పాల్గొన్న ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్, ఎస్పీ

దివాన్‌చెరువు, మే 8: జిల్లాలోని 1577 పోలింగ్ కేంద్రాల వద్ద నిర్వహించే భద్రతా ఏర్పాట్లు, అందుకు అనుగుణంగా అక్కడ సిబ్బంది నియామకంపై తీసుకున్న చర్యలపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.మాధవీలత, ఎస్పీ పి.జగదీష్ కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యా లయం ఆవరణలో ఎన్నికల సాధారణ పరిశీలకులు పోలింగ్ ముందు రోజున, పోలింగ్ రోజున (ఈ నెల 12,13 తేదీల్లో) అనంతరం స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ మాధవీలత, ఎస్పీ జగదీష్‌లతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.బాలసుబ్రహ్మ ణ్యం, కమల్‌కాంత్ సరోచ్, పోలీస్ పరిశీకుడు బలరాం మీనాలకు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద నిర్వహించే భద్రత ఏర్పాట్లు, అక్కడ సిబ్బంది నియామకంపై తీసుకున్న చర్యలపై కలెక్టర్, ఎస్పీ వివరించారు. పోలింగ్ అనంతరం అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన బ్యాలెట్ యూని ట్లను నన్నయ విశ్వవిద్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయా నియోజకవర్గాల స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేశామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తున్నామని, అందుకు అనుగుణంగా లెక్కింపు కోసం టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా టేబుల్స్ ప్రత్యేక మార్గాలు ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లాలోని 19 మండలాలు, మూడు పురపాలక సంఘాల పరిధిలో ఉన్న 1513 పోలింగ్ కేంద్రాల్లో భద్రత సిబ్బందిని, ఇతర అనుబంధశాఖల ఉద్యోగులను నియమించినట్టు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా భద్రతా ఏర్పాట్లు విషయమై కార్యాచరణ వివరిం చారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాట్లు తీరును పరిశీలించారు. ఇందుకోసం సిబ్బందిని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. లెక్కింపు కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు సేవలందిస్తారని చెప్పారు.

## ఓటర్లకు భద్రత కల్పించడమే ప్రథమ కర్తవ్యం: ఎస్పీ

రాజమహేంద్రవరం, మే 8(ఆంధ్రజ్యోతి): ఎన్నికల నేపథ్యంలో 8మంది ట్రైనీ ఐపీఎస్‌లను జిల్లాకు కేటాయించారు. నియోజకవర్గాల్లో పలు బాధ్యతలను వారు పర్యవేక్షించనున్నారు. ఎన్నికల విధుల నిర్వహణ గురించి ఎస్పీ జగ దీశ్ వారికి వివరించారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవ డానికి భద్రత కల్పించడమే ప్రథమ కర్తవ్యంగా విధులు నిర్వహించాలని చెప్పారు. అవాంఛనీయ సంఘనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని సూ చించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం నడుచుకోవాలన్నారు. నియ మా వళిలోని నిబంధనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించడానికి వీల్లేదని ఎస్పీ చెప్పారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటువేసిన పీవోఓలు

దివాన్‌చెరువు, మే8 : సార్వత్రిక ఎన్నికలలో విధులు నిర్వహించ నున్న ఇతర పో లింగ్ సిబ్బంది (ఓపిఓలు) తమ ఓటుహక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా బుధవారం వినియోగించుకున్నారని ఆర్వో, రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఏ. చైత్ర వర్షిణి తెలిపారు. ఇందుకోసం పాలచర్లలోని బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఫెసిలిటేషన్ కేంద్రంఏర్పాటు చేశారు. పెద్దఎత్తున ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్నారని ఆమె తెలిపారు. నియోజకవర్గంలోని 216పోలింగ్ కేంద్రాల పరిధిలో 512మందిని నియోజక వర్గపరిధిలో ఇతర పోలింగ్ సిబ్బందిగా ఉపాధ్యాయులను, ఇతర శాఖలసిబ్బందిని నియమించి నట్టు తెలిపారు.

## మునికూడలి ఇసుక ర్యాంపు నిలిపివేసిన స్థానికులు

సీతానగరం, మే 8: మండలంలోని మునికూడలి ఇసుక ర్యాంపును బుధవారం సాయంత్రం స్థానికులు నిలిపివేశారు. చాలారోజుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఏ విధమైన మార్కింగ్‌లు లేకుండా విచ్చలవిడిగా ఇసుకరవాణా చేస్తున్నారంటూ గ్రామస్థులు పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు. దీంతో మునికూడలి గ్రామానికి చెందిన ఖండవల్లి ప్రకాష్ మైన్స్ డిపార్ట్‌మెంట్ వద్ద ఆర్‌టీఐలో సమాచారం కోరిన మీదట అక్కడి నుంచి వచ్చిన వివరాల మేరకు మునికూడలి ఇసుక ర్యాంపులో జరుగుతున్న అక్రమాలపై స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. అయినా స్పందన లేకపోవడంతో స్థానికులు సదరు ర్యాంపును బుధవారం నిలిపివేశారు. సదరు ర్యాంపు నుంచి వెళుతున్న ఇసుక లారీల వలన రోడ్డు పొడవునా ఇసుక పేరుకుపోయి వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా అధిక లోతు, రాత్రిపూట ఇసుక లోడింగ్, 4, 5 ఎక్స్‌కవేటర్లతో ఇసుక లోడింగ్ చేస్తున్నారని నిలిపివేశారన్నారు. కూలీలతోనే చేయించాలని, రాత్రిపూట ఇసుక రవాణా చేయకూడదని, నిబంధనలకుమించి లోతు తవ్వకూడదని ప్రధాన రహదారిపై పేరుకుపోయిన ఇసుకను తొలగించి ప్రమాదాలను నివారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా తలుపులమ్మ తల్లి జాతర

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



తునిరూరల్, మే 8: ప్రసిద్ధి పుణ్యక్షేత్రం లోవ దేవస్థానం ఆధ్వర్యంలో తలుపులమ్మ తల్లిజాతర కన్నుల పండువగా జరిగింది. లోవ కొత్తూరులో నిర్వహించిన ఈ జాతర మహోత్సవానికి పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ దేవతా మూర్తుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. బుధవారం సాయంత్రం లోవకొత్తూరులో నిర్వహించిన అమ్మవారి శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో ప్రత్యేక ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## చంద్రేడులో దగ్గుబాటి హితేష్ రోడ్‌షో

రంగంపేట, మే 8: అనపర్తి నియోజక వర్గ ఎన్డీయే అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్రవరం పార్లమెంట్ ఎన్డీయే అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరి తనయుడు దగ్గుపాటి హితేష్ బుధవారం రంగంపేట మండలం చంద్రేడు నుంచి ఎన్నికల ప్రచారం రోడ్‌షో ప్రారంభించారు. పెదరాయవరం, రామేశంపేట, కోటపాడు, వెంకటాపురం, సుభద్రంపేట, దొడ్డిగుంట గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దగ్గుపాటి హితేష్ లు రాబోయే ఎన్నికల్లో తమ అమూల్యమైన రెండు ఓట్లను కమలంగుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. రాజానగరం టీడీపీ ఇన్‌చార్జ్ బీవీఆర్‌చౌదరి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవింద్, త్రిమూర్తులు,సత్తిబాబు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో చేసింది శూన్యం

- సభలో ఓట్లు అభ్యర్థించిన భరత్

రాజమహేంద్రవరం, మే 8(ఆంధ్రజ్యోతి): కేబుల్ ఆపరేటర్లతో సిటీ వైసీపీ అభ్యర్థి భరత్‌రామ్ ఓ కల్యాణ మండపంలో సమావేశం ఏర్పాటు చేశారు. సంఘాల ప్రతినిధులు చేసిన డిమాండ్లకు సమాధానం చెప్పలేకపోయారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మాటేమిటనే ప్రశ్నకు మిన్నకుండిపోయారు. కేబుల్ ఆపరేటర్ల సమస్యలను గాలికి వదిలేసి సంబంధం లేని విషయాలు మాట్లాడారు. ఓట్లు రాబట్టాలని వారికి భరత్ సూచించారు.


ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రతినిధులు

## పాలిసెట్ ఫలితాల్లో ‘తిరుమల’ విద్యార్థుల ప్రతిభ

రాజమహేంద్రవరంరూరల్ మే 8: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన పాలిసెట్ ఫలితాల్లో రాజమహేంద్రవరంలో గల తిరుమల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్టు తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. జె.యశ్వంత్ సాయి, సీహెచ్‌వీఎస్‌ఎస్ వర్శిణి 120 మార్కులకు 120 మార్కులు, జి.ప్రభవ్ తేజ, డి.శ్రీవేద్‌లు 120 మార్కులకు గాను 119 మార్కులు సాధించి స్టేట్ 7వ ర్యాంకును సాధించాడన్నారు. చిట్టూరి త్రివేణి, ఈడుపుగంటి వంశీధర్, పదిలం వెంకట నాగ సూర్యధావన్ స్టేట్ 14వ ర్యాంకు, గన్నంనీడి వాత్సల్య స్టేట్ 21వ ర్యాంకు, మెకరాల కృష్ణ శ్రావణి సాకేత్, మంగు కిరణ్ సుబ్రహ్మణ్య స్టేట్ 24వ ర్యాంకు, యడ్లూరి కృష్ణ చైతన్య స్టేట్ 40వ ర్యాంకు, నల్లబోతుల షణ్ముఖ సాయినాథ్, మద్దు సూర్యదేవ్ చింతపల్లి భార్గవ శ్రీవెంకట గణేష్, దొండి ప్రీతిక శరణ్య స్టేట్ 42వ ర్యాంకు సాధించారన్నారు. టాప్ 20లో 7 ర్యాంకులు టాప్ 50లో 15 ర్యాంకులు, టాప్ 100లో 24 ర్యాంకులు సాధించి అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్లతో కలిసి అభినందించారు.

# నేను నికార్సయిన కాపుని

**పవన్‌కల్యాణ్‌పై ముద్రగడ ఫైర్**

కిర్లంపూడి, మే 8: తాను నికార్సయిన కాపునని, తన తండ్రి, తల్లి, కోడలు అందరూ కాపులేనని, మీ చరిత్ర బయటపెట్టాలని వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు సవాల్ చేశారు. చిన్నాచితక నటీనటులతో ప్రచారం చేయిస్తున్నారంటే ఓటమి తెలిసిపోయిందని విమర్శించారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో ముద్రగడ బుధవారం విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు కాపు ఉద్యమాన్ని అణిచివేశారన్నారు. తనను, తన కుటుంబాన్ని రోడ్డుకీడ్చారన్నారు. పవన్‌కల్యాణ్ హైదరాబాద్ నుంచి వస్తే ఇక్కడ పిఠాపురంలో పట్టం కట్టాలా అని ప్రశ్నించారు. తన కూతురికి తనకు మధ్య చిచ్చు పెట్టిన పవన్‌కల్యాణ్ వాళ్ల ఇంట్లో ఆడవాళ్ల కోసం ఎందుకు మాట్లాడలేకపోతున్నారని విమర్శించారు. పవన్‌కల్యాణ్ ఒప్పుకుంటే ఆయన మాజీ భార్యలు, ప్రస్తుత భార్యకు వైసీపీలో ఎమ్మెల్యే సీట్లు ఇప్పిస్తామన్నారు. పవన్‌కల్యాణ్ స్వచ్ఛమైన కాపు అయితే రికార్డు బయట పెట్టాలన్నారు. కాపు ముసుగులోకి కాపు వాడికి చేయరా అని కార్యకర్తలతో చెప్పిస్తున్నారని వంగా గీత కూడా కాపు కులస్తురాలే నన్నారు. ప్రజలు చప్పట్లు కొడుతుంటే పూనకం వచ్చి ఆవేశంతో పవన్‌కల్యాణ్ మాట్లాడుతున్నారన్నారు. సినిమాలో నటన ఇక్కడ చూపిస్తే జై కొట్టాలా అని ముద్రగడ ప్రశ్నించారు.

# అభ్యర్థితో.. ఒకరోజు


ఆంధ్రజ్యోతి చదువుతూ


భార్య, కుమార్తెతో గోరంట్ల

# ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు విసిగిపోయారు

**ఆరు సార్లు ఎమ్మెల్యే..ఓ సారి మంత్రి..**
**అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి**
**అనునిత్యం ప్రజల్లోనే ఉంటున్న రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి**
**అల్పాహారం, భోజనం కూడా ఒక్కోసారి ప్రజల మధ్యనే**

‘ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు విసిగిపోయారు. యువతకు ఉపాధి లేదు. చేనేత పరిశ్రమ నిర్వీర్యం అయింది. కులవృత్తుల వారు పనులు లేక అనేక అవస్థలు పడుతున్నారు. బీసీ వర్గాల ప్రజలు దెబ్బతిన్నారు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 27 పథకాలు రద్దు చేశారు. ’ అని రాజమహేంద్రవరం రూరల్ టీడీపీ అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. ‘అభ్యర్థితో ఒకరోజు’లో బుచ్చయ్యచౌదరి దినచర్యను ‘ఆంధ్రజ్యోతి’ పరిశీలించింది..ఓ వైపు ఊపిరిసల్పని ప్రచారం, మరోవైపు నాయకులతో వరుస భేటీలతో ఆయన బిజీగా గడుపుతున్నారు. ఏడు పదుల వయస్సులోనూ యువకులతో పోటీపడుతూ ఆయన ప్రచారంలో దూసుకుపోతున్న విధానం చాలా మందిని ఆశ్చర్యపరుస్తోంది. ఒకరోజు ఆయనతో ‘ఆంధ్రజ్యోతి’ చేసిన ప్రయాణంలో పలు విషయాలను గమనించింది..

**కడియం/ రాజమహేంద్రవరం రూరల్**


అల్పాహారం తీసుకుంటున్న గోరంట్ల

**బిజీ షెడ్యూల్**

ఉదయం 5 గంటలకు బుచ్చయ్యచౌదరి నిద్ర లేస్తున్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నాయకులతో ఫోన్‌లో మాట్లాడుతున్నారు. ఆరోజు జరగాల్సిన ప్రచారం, ఇతర కార్యక్రమాలపై ఫోన్‌లో చర్చిస్తున్నారు. అనంతరం 7 గంటలకు ఫ్రెష్ అయ్యి 7.30కు ఇంటివద్దనే అల్పాహారం తీసుకుంటారు. కుదరకపోతే కారులోనే టిఫిన్ చేస్తున్నారు, ప్రచారం మధ్యలో 10 గంటలు, 11 గంటల మధ్య ఇంటి వద్ద నుంచి తీసుకువచ్చిన అల్పాహారం, మజ్జిగ తీసుకుంటున్నారు. 1.30 నుంచి 2.30 వరకు భోజన విరామం. ఆ సమయంలో వివిధ సంఘాలు, నాయకులతో భేటీ అవుతున్నారు.

**నిర్విరామంగా ప్రచారం..**



ఇంటి వద్ద క్యాడర్‌తో సమాలోచనలు

తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్విరామంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. రాత్రి 10.30 కు ఇంటికి చేరుకుని భోజనం చేసిన తర్వాత సమయం కేటాయించి మరుసటి రోజు ప్రచారం షెడ్యూల్, కేడర్‌తో ఫోన్‌లో మాట్లాడుతున్నారు. ఇలా రాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు కేవలం 5 గంటల పాటు నిద్రిస్తున్నారు. సాధారణంగా గోరంట్ల బుచ్చయ్యచౌదరి నిత్యం ప్రజల మధ్యనే ఉంటారు. ఉదయం 5 గంటలకు నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకున్న అనంతరం పత్రికలను చదువుతారు.



**కూటమి ప్రభుత్వం రాబోతోంది..**

తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రాబోతోంది ప్రజలకు మంచి రోజులు వస్తున్నాయి. రాష్ట్రం ప్రగతి సాధించబోతోంది. రాజమహేంద్రవరం పట్టణం, రూరల్ నియోజకవర్గంపై తనకు పూర్తి పట్టుంది. ముఖ్యంగా రూరల్ గ్రామాలతో పాటు పట్టణంలో రూ.1,000 కోట్ల నుంచి 1,200 కోట్ల రూపాయలతో మురుగునీరు పోయే విధంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చే విధంగా ప్రతిపాదనలు చేస్తున్నాం. వర్షాలు సమయంలో పట్టణ ప్రజలకు ముంపు సమస్యల లేకుండా, మురుగునీరు సమస్య లేకుండా చేయడం కోసం ప్రణాళిక చేస్తున్నాం. అలానే గోదావరి చెంతనే ఉన్నా తాగునీరు సమస్య ఉంది. జలజీవన్ మిషన్ రద్దు చేశారు. కేంద్ర సహకారంతో జలజీవన్ మిషన్ తీసుకువచ్చి ప్రతీ ఒక్కరికి సురక్షితమైన తాగునీరు ఇవ్వాలనేది ముఖ్య ఉద్దేశం. కడియం మండలంలో ఇళ్లు లేని వారికి స్థలాలు ఇచ్చేందుకు ప్రతిపాదనలు, కడియపులంకలో కేంద్ర నిధులతో నిర్మాణం ప్రారంభించి మధ్యలో నిలిచిపోయిన భవనం పూర్తి చేయడం వంటి పనులకు ప్రతిపాదనలు చేస్తున్నాం.



–గోరంట్ల బుచ్చయ్యచౌదరి

# కాంగ్రెస్ మేనిఫెస్టోతో దేశ, రాష్ట్రాభివృద్ధి

**ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు**


ఓఎన్‌జీసీ రిటైర్డ్ ఉద్యోగిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న గిడుగు

రాజమహేంద్రవరం సిటీ, మే 8: కాంగ్రెస్ పార్టీ విధానాలు, మెనిఫెస్టోతో దేశ, రాష్ట్రాభివృద్ధి సాధ్యమౌతుందని రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు అన్నారు. బుధవారం రాజమహేంద్రవరం సిటీ, రూరల్, రాజానగరం నియోజకవర్గాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్ల మోదీ పాలనలో రైతులు, కార్మికులు, కర్షకులు, పేదలు తీవ్రంగా నష్టపోయారని, నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం పూర్తి చేయకుండా ప్రజలను అన్యాయం చేశారని మండిపడ్డారు. అలాగే రాష్ట్రంలో వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. రాష్ట్రం, దేశం బాగుపడాలంటే కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలన్నారు. అనంతరం రాజమహేంద్రవరం రూరల్‌లో ఓఎన్‌జీసీ రిటైర్డ్ మేనేజర్ బీఎస్‌బీ ప్రసాద్ కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు గిడుగు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే రాజమహేంద్రవరంలో సిటీ అభ్యర్థి బోడా వెంకట్ తోను, రూరల్‌లో అభ్యర్థి బాలేపల్లి మురళీధరరావుతోను, రాజానగరంలో అభ్యర్థి పెద్దబాబుతోను ఎన్నికల ప్రచారం చేశారు. హస్తం గుర్తుకు ఓట్లేసి తనను ఎంపిగాను, ఎమ్మెల్యేలుగా తమ ఏడుగురు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# నల్లమిల్లి జీవితం అందరికీ ఆదర్శం

- మూలారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన నల్లమిల్లి కుటుంబం


మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు

అనపర్తి, మే 8 : నమ్ముకున్న వారిని కాపాడుకుంటూ ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి జీవితం ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకో వాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. బుధవారం మూ లారెడ్డి జయంతి సందర్భంగా నియోజకవర్గంలోని ఆయన అభిమానులు, టీడీపీ శ్రేణులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నల్లమిల్లి నివాసంలో మూలారెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి ఆయన సతీమణి సత్యవతి, కుమారుడు, కోడలు రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు మనుమడు మనోజ్‌రెడ్డి మనుమరాలు డాక్టర్ సనాతని నివాళులర్పించారు. అభిమానులు ఏర్పాటుచేసిన కేక్‌ను రామకృష్ణారెడ్డి కట్ చేశారు. అనంతరం అనపర్తిలోని ఏరియా ఆసుపత్రిలో రోగులు రామకృష్ణారెడ్డి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం టీడీపీశ్రేణులు అనపర్తి మెయిన్‌రోడ్డుపైశాంతి ర్యాలీ నిర్వహించారు. అనపర్తిలోని తేతలి రామిరెడ్డి మంగ య్య మ్మ చారిటబుల్ ట్ర స్టు వృద్ధాశ్రమంలో టీడీపీ నాయకులు సిరసపల్లి నాగేశ్వరరావు, తమలంపూడి సుధాకరరెడ్డి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

# త్వరలోనే రాక్షస పాలన నుంచి ప్రజలకు విముక్తి

- ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి


పెదపూడి: పెద్దాడలో రాజానగరం టీడీపీ ఇన్‌చార్జి బీవీఆర్ చౌదరితో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న ఎన్డీయే అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి


పెదపర్తిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నల్లమిల్లి కుమార్తె డాక్టర్ సనాతని


పెద్దాడలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ వృద్ధురాలికి కమలం గుర్తును చూపుతూ ఓటు అభ్యర్థిస్తున్న నల్లమిల్లి తనయుడు మనోజ్‌రెడ్డి

అనపర్తి, మే 8 : త్వరలోనే రాక్షస పాలన నుంచి ప్రజలకు విముక్తి లభించనుందని ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో రామరాజ్యం ప్రజలకు చేరువకానుందని ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసి ప్రచారం నిర్వహించారు. పెదపూడి మండలం పెద్దాడలో రాజానగరం టీడీపీ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణచౌదరితో కలిసి ప్రచారం నిర్వహి ంచారు. రంగంపేట మండలంలో పలు గ్రామాలలో రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థిని పురందేశ్వరి తనయుడు హితేష్‌తో కలిసి రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరికి గ్రామాల్లో విశేష ఆదరణ లభించింది. ప్రతిచోటా హారతులు పడుతూ మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నల్లమిల్లి మాట్లాడుతూ ఐదేళ్లుగా ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా వారి ఇబ్బందులు తీర్చే నాథుడే లేకుండా పోయాడని అనపర్తి నియోజకవర్గంలో కేవలం ఆర్చ్‌ల నిర్మాణాలతోనే సరిపెడుతూ అదే అభివృద్ధిగా చూపే నాయకులు ఉన్నారని, ప్రశ్నించిన గొంతులపై అక్రమ కేసులు బనాయిస్తూ రాక్షసపాలన సాగించారని త్వరలోనే ప్రజలకు విముక్తి కలుగుతుందన్నారు.

**పెద్దాడలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు**

పెదపూడి మండలం పెద్దాడలో గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పల్లపాటి వెంకన్న, అప్పారావు, పల్లపాటి ఎర్రోడు, పైడిమళ్ళ రామకృష్ణ, పి మోహన్ తదితరులు తమ అనుచరులతో ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి బొడ్డు పార్టీలోకి ఆహ్వానించారు.

**పెద్దాడలో మనోజ్, పెడపర్తిలో సనాతని, పీరా రామచంద్రపురంలో మహాలక్ష్మి ప్రచారం**

పెదపూడి మండలం పెద్దాడలో ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి తనయుడు మనోజ్‌రెడ్డి, అనపర్తి మండలం పెడపర్తిలో నల్లమిల్లి కుమార్తె డాక్టర్ సనాతని, పీరా రామచంద్రపురంలో నల్లమిల్లి సతీమణి మహాలక్ష్మి ఇంటింట ప్రచారం నిర్వహించారు. వీరు గ్రామాలలో పర్యటిస్తూ రెండు ఓట్లను కమలం గుర్తుపై వేసి అసెంబ్లీ అభ్యర్థి నల్లమిల్లిని పార్లమెంట్ అభ్యర్థిని పురందేశ్వరిని గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు.


రంగంపేటలో వైసీపీ నాయకులను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ అభ్యర్థిని పురందేశ్వరి తనయుడు హితేష్, అనపర్తి ఎన్డీయే అభ్యర్థి నల్లమిల్లి

## రవాణారంగ కార్మికుల కోసం కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి

- ఆత్మీయ సమావేశంలో కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్


రవాణా రంగ కార్మిక ఆత్మీయ సమావేశంలో ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, మే 8 : రవాణా రంగ కార్మికుల కోసం ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషి చేస్తానని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం తిలక్ రోడ్డులోని పార్టీ ఎన్నికల కార్యాలయంలో బుధవారం రవాణా రంగ కార్మిక జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ముచ్చికర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన రవాణా రంగ కార్మికుల ఆత్మీయ సమావేశంలో ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మిక సమస్యలను ముచ్చికర్ల ఈ సమావేశంలో ఆదిరెడ్డి శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రవాణా రంగానికి సంబంధించిన లారీ, టాక్సీ, ఆటో డ్రైవర్లు, మెకానిక్‌లు, టింకరింగ్ వర్కర్లు, పెయింటర్లు, ఎలక్ట్రీషియన్, టైర్లు పిట్టింగ్ చేసే కార్మికులు, లారీ క్లీనర్లు అందరికీ మేలు జరిగేవిధంగా వీరి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ఎప్పటినుంచో సంవత్సరాల తరబడి టాక్సీలను నమ్ముకుంటూ ప్రజా రవాణా చేస్తున్న ట్యాక్సీ స్టాండ్‌ను కొంతమంది స్వార్థపరులు అధికారం చేతుల్లో ఉంది కదా అని వాటిపై అధికారుల ద్వారా దౌర్జన్యం చేసి కార్మికుల జీవితాలను అతలాకుతలం చేశారని, నా దృష్టికి వచ్చిందని తాను అధికారంలోకి వస్తే ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. వృత్తి, ఆరోగ్య, ఆర్థిక భద్రత, కుటుంబ సంక్షేమంకోసం కృషిచేస్తానని చెప్పారు. అనంతరం ముచ్చికర్ల సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. ట్రాన్స్‌పోర్టు డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారికి ఏడాదికి రూ.15వేలు సాయం, వాహనాలు కొనుగోలు చేసేవారికి రూ.4లక్షలు సబ్సిడీ, 5శాతం వడ్డీ రుణం ఇచ్చేందుకు, చంద్రబీమా పునరుద్ధరణ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాశి నవీన్ కుమార్, రవి యాదవ్, టిప్పర్ యూనియన్ అధ్యక్షుడు కొత్తపల్లి వీరభద్రరావు, వరదానాగేశ్వరరావు, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి ఎంపీ రమణ, టి సత్యనారాయణ, కే నాగేశ్వరావు, బాలాజీ నాగేశ్వరరావు, మల్లిబాబు పాల్గొన్నారు.

# తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

## ఏజెన్సీ సమాచారం

### ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కెమెరాల ఏర్పాటు

**రిటర్నింగ్ అధికారి ప్రశాంత్‌కుమార్**

రంపచోడవరం, మే 8: ఈనెల 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కెమెరా లు ఏర్పాటు చేస్తామని రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వెబ్ కెమెరాలపై బూత్‌లెవెల్ అధికారుల(బీఎల్‌వో) శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ వెబ్ కాస్టింగ్ కెమెరాలు ఏవిధంగా ఉపయోగించాలో పూర్తిస్థాయిలో శిక్షణ పొంది అవగాహన పెంపొందించుకోవాలన్నారు. వెబ్ కాస్టింగ్ కెమెరాలు ఆన్, ఆఫ్‌లైన్లోకూడా పనిచేస్తాయన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు ఎ.కృష్ణజ్యోతి, ఆర్ఐలు విగ్నేష్, నగేష్, వీఆర్వోలు పాల్గొన్నారు.

### పోస్టల్ బ్యాలెట్‌తో 434 మంది ఓటు

స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల(బాలికలు)లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో బుధవారం 434 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఇతర జిల్లాల నుంచి 58 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్లు ఏవీ రమణ, కృష్ణజ్యోతి, నజీముల్లా, నాగమణి, నాగరాజు, సత్యనారాయణ, సత్య సులోచన, డీటీలు శ్రీధర్, బి.రాజు, శివ, రవీంద్రబాబు, ఎ.సత్యనారాయణ, స్వామి, విశ్వనాథ్, సరిత, వీరభద్రరావు, బాలాజీ పాల్గొన్నారు.

### జెన్కో లోయర్, అప్పర్ సీలేరు ఉద్యోగుల ప్రతిభ

మోతుగూడెం, మే8: కడపలోని రాయలసీమ థర్మల్ ప్లాంట్‌లో ఏపీ జెన్కో ఉద్యోగులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. చింతూరు మండలం మోతుగూడెం జెన్కో లోయర్, అప్పర్ సీలేరు ఉద్యోగులు పాల్గొన్నారు. జెన్కోలోయర్ సీలేరుఉద్యోగులు కాపలా నాటకం ప్రదర్శించారు. ప్రస్తుతం సమాజంలో మన పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు. కాపలా కాయగలం కానీ వారి మనసులను కాపలా కాయలేం అనే ఇతివృత్తంపై నాటిక కాపలా అనే నాటికను ప్రదర్శించారు. ఆ నాటికకు ద్వితీయబహుమతి వచ్చింది. ఉత్తమ క్యారెక్టర్ నటుడుగా సతీష్ రాఘవన్ ఎంపికయ్యారు. అలాగే పాటల పోటీల్లో ఎం.లక్ష్మణరావు ద్వితీయ బహుమతి సాధించారు. వీరిని సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ బొడ్డు శ్రీధర్, ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ ఇఫ్ ఇంజనీర్ భీమవరపు బాలకృష్ణలు, అప్పలర్ సీలేరు డీఈఎం లక్ష్మినారాయణ, ఎంటీకే ప్రసాద్, ఉపేంద్ర, ఎం.కిరణ్ అభినందించారు



### చింతూరు ఏఎస్ఐ కుశలన్న మృతి

చింతూరు, మే 8: చింతూరు పోలీసుస్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్ఐ నోవా కుశలన్న (58) బుధవారం మృతి చెందారు. కుశలన్నకు గతనెల 29న పక్షవాతం వచ్చింది. దీంతో ఆయనను కాకినాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన ఆసుపత్రిలో మృతి చెందారు. కుశలన్నది గంగవరం మండలం లొద్దుపాలెం. కాగా ఆయన కాకినాడ జిల్లా అన్నవరంలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు.

### అవినీతితోనే జగన్‌కి బంధుత్వం : కొత్తపల్లి గీత

రాజవొమ్మంగి, మే 8: గిరిజనులు నా అక్క చెల్లెలు, నా అన్నతమ్ముల్లు అనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గిరిజనుల కోసం ఏం చేశాడని బీజేపీ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత ప్రశ్నించారు. బుధవారం మండలంలోని చెరుకుంపాలెం, జడ్డంగి, వట్టిగెడ్డ, దూసరపాము, రాజవొమ్మంగి గ్రామల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి, ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం కూడ కూటమి ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత, ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవిల ఆధ్వర్యంలో చెరుకుంపాలెం గ్రామానికి చెందిన వైసీపీ పార్టీ నాయకులు తోలాటి దుర్గప్రసాద్ తన కార్యకర్తలతో కలిసి టీడీపీ తీర్థం పుచుకున్నారు.

### అభివృద్ధికి పట్టం కట్టండి

● ఎన్నికల ప్రచారంలో టీడీపీ మండలాధ్యక్షుడు రమేష్

ఎటపాక, మే 8: అభివృద్ధి చేసే ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన కొత్తపల్లి గీత, మిరియాల శిరీషాదేవీలకు ఓటు వేసి గెలిపించి, పట్టం కట్టాలని టీడీపీ మండలాధ్యక్షుడు పుట్టి రమేష్, అరకు పార్లమెంటరీ కార్యదర్శి ముువ్వా శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా కూటమి నాయకులు బుధవారం గన్నవరం, ఎటపాక, నల్లకుంట, గుండాలకాలనీ, గౌరిదేవిపేట, చింతలగూడెం, పురుషోత్తపట్నం తదితర గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు.

### రూ.3వేలు అపరాధ రుసుముతో రేపటి వరకూ ఇంటర్ ఫీజు గడువు

రాజమహేంద్రవరం, మే 8(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ అడ్వాన్సు సప్లిమెంటరీ-2024 పరీక్షలకు ఇంకా ఫీజు చెల్లించని విద్యార్థులు తత్కాల్ స్కీం కింద రూ.3వేల అపరాధ రుసుముతో ఆన్‌లైన్‌లో ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం 3గంటలలోపుగా దరఖాస్తు చేసుకోవచ్చని ఇంటర్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఎన్ఎస్‌వీఎల్ నరశింహం తెలిపారు. తత్కాల్ స్కీంలో ఫీజు చెల్లించిన విద్యార్థులకు జిల్లా కేంద్రంలో మాత్రమే పరీక్ష నిర్వహిస్తారన్నారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్స్ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## భరత్ రామ్‌ను ఓడించేందుకు ప్రజలు సిద్ధం

● ఆవభూముల స్కాం, 25శాతం కమిషన్, భోగస్ పట్టాలు
● అసలు వైసీపీ పాలనంతా అవినీతిమయమే
● కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్



మెయిన్ రోడ్డులో కార్యకర్తల జోష్

రాజమహేంద్రవరం సిటీ, మే 8 : రాజమహేంద్రవరంలో భరత్‌రామ్‌ను ప్రజలంతా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని సిటీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాజమహేంద్రవరంలోని స్థానిక 6, 21, 22, 23, 24, 25, 29, 30, 31, 32, 33 డివిజన్లలో ఆయన, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, జనసేన నగర అధ్యక్షుడు వై.శ్రీను, మాజీ కార్పొరేటర్లు డివిజన్ ఇంచార్జీలతో కలసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో కార్యకర్తలు ప్రజల నుంచి ఘనస్వాగతం లభించింది, మహిళలు, హారతలు ఇచ్చి పూలవర్షంతో స్వాగతించారు. ఈ ప్రజలందరికీ ప్రచార వాహనం పైనుంచి నమస్కరిస్తూ ముందుకుసాగారు. పలు ప్రాంతాలలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఐదేళ్లలో ఎంపీ భరత్‌రామ్ చేసిందేమిటని ప్రశ్నిస్తే ఆవ భూముల స్కాంతో కోట్లు దిగమింగాడని, నగరంలో అభివృద్ధి పనులు అని చెప్పి అనాలోచితంగా పనులు చేసి ఆయా పనులలో 25 శాతం కమిషన్ నొక్కేసారని చెప్పారు. ఈ పనుల సత్తా నిన్న పడిన గంటవర్షానికే ప్రజలకు పూర్తిగా అర్థమైందన్నారు. ఇళ్లలోకి నీరువెళ్లి విలువైన సామాన్లు పాడైపోయాయని, పరిసరాలు దుర్గధంగా మారి చాలా ఇబ్బందులు పడ్డారని చెప్పారు. నగరంలో ప్రజలకు ఇళ్ల స్థలాల పేరుతో ఎన్నికల కోడ్‌కు ఒకరోజు ముందు ఆగ మేఘాలపై భూమిలేని స్థలానికి ఎందుకూ పనికిరాని 25వేల బోగస్ పట్టాలను ఇచ్చి ప్రజలను మోసం చేశాడన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో ఏదైన పనులు చేపట్టేటప్పుడు ఆలోచించి ప్రణాళికలువేసి, సలహాలు సూచనలు తీసుకుని చేయాలని కాని అంతా నాఇష్టం నాకు నచ్చినట్టే జరగాలని నగరాన్ని నాశనం చేశాడన్నారు. అవినీతి పరుడైన ఈ రీల్స్ స్టార్ ప్రజలు ఓడిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో వైసీపీ పాలన అంతా అవినీతిమయమైందన్నారు. ఇసుక, మట్టి, మద్యం మాటున వేలకోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. అన్నివ్యవస్థలను జగన్ భ్రష్టు పట్టించాడన్నారు. పన్నుపోటు, అధిక ధరలు, నిరుద్యోగం, కార్పొరేషన్ల నిర్వీర్యం, విద్యుత్‌చార్జీలు పెంపు, నిత్యావసరాల ధరల పెంపు, పోలవరాన్ని పూర్తి చేయకపోవడం, మూడు రాజధానుల పేరుతో నాటకాలు, పేదవారికి పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూసివేశారన్నారు. సైకిల్ గుర్తుపై ఓటువేసి తనను ఎమ్మెల్యేగాను, కమలం గుర్తుపై ఓటువేసి దగ్గుబాటి పురందేశ్వరిని ఎంపీగాను గెలిపించాలన్నారు.

● **రోడ్ షో సాగిందిలా**

కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ రోడ్ షోకు విశేష స్పందన లభించింది. ఉదయం 9గంటలకు స్థానిక 25వ డివిజన్ భరత్ బొమ్మలు నుంచి ప్రారంభమై టౌన్ హాలు రోడ్డు గాంధీ విగ్రహం వరకు సాగింది. అటుపై ప్రజలతో మాట్లాడాక అక్కడ నుంచి అజంతా హోటల్ రోడ్డు చేరుకుంది. అక్కడి నుంచి గోదావరి బండ్ రోడ్డులోని రామ్‌సాయి ఫైనాన్స్ కార్యాలయం రోడ్డుకు అటుపై మధ్యాహ్నం 1:30కు కంబం సత్రం రోడ్డుకు చేరుకుంది దారిపోవడవునా ప్రజలకు ఆదిరెడ్డి శ్రీనివాస్ అభివాదం చేస్తూ గెలిపించాలని కోరుతు ముందుకు సాగారు. అనంతరం సాయంత్రం 4గంటలకు 29వ డివిజన్‌లో అన్నపూర్ణంపేట సోమలమ్మ ఆలయం వద్దనుంచి రోడ్‌షో ప్రారంభమై రైల్వేగేట్ మీదుగా అశోక థియేటర్ సెంటర్, ఆజాద్‌చౌక్‌కు చేరుకుంది. అక్కడి నుంచి లక్ష్మీవారపుపేట చేరుకుని ఆ ప్రాంతంలో రోడ్ షో నిర్వహించారు. ఇన్నమూరి దీపు, మాటూరి సిద్ధార్థ, శెట్టి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



రోడ్ షోలో కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఆదిరెడ్డి శ్రీనివాస్



టౌన్ హాలు రోడ్డులో కక్కిరిసిన జనం

### అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు

● డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు

రాజమహేంద్రవరం రూరల్ మే8: ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. ప్రథమ చికిత్సా కేంద్రాలు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైద్య సిబ్బందితో తగిన మందులతో పాటు ప్రథమ చికిత్స కూడా అందించాలని తెలిపారు. ఏదైనా ప్రథమ చికిత్స అవసరం వుంటే వెంటనే పై అధికారులకు తెలియపరచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వున్న వైద్యాధికారులకు రిఫర్ చేయాలని సూచించారు. 996 పోలింగ్ కేంద్రాలవద్ద ఈ కేంద్రాలు ఏర్పాలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

### నేటి నుంచి ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తు

రాజమహేంద్రవరం, మే 8(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఐటీఐలలో 2024-25 ఏడాదికి మొదటి విడత ప్రవేశాల కోసం దరఖాస్తులు కోరుతున్నామని ధవళేశ్వరం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్ఆర్ఆర్ కృష్ణన్ తెలిపారు. ఈ నెల9నుంచి జూన్ 10వరకూ iti.ap.gov.in వెబ్‌సైటులో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒరిజినల్స్ రెండు జిరాక్సు కాపీలతో వచ్చి వెరిఫికేషన్ చేయించుకొని రశీదు పొందాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9294050231, 7801095303 నెంబర్లలో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

### టీడీపీ కమాండ్ కంట్రోల్‌లో గన్నికృష్ణ సేవలు

రాజమహేంద్రవరం సిటీ, మే 8: తెలంగాణ రాష్ట్రం హైదారాబాద్‌లో ఏర్పాటు చేసిన టీడీపీ సెంట్రల్ కమాండ్ కంట్రోల్‌లో రాజమహేంద్రవరానికి చెందిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ సేవలు అందిస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులను తిప్పికొట్టేందుకు ఆయాపార్టీలు సిద్ధమవుతున్నాయి పార్టీ సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామ్మోహనరావు, మాజీ ఎమ్మెల్సీ వివి చౌదరి, టీడీ జనార్ధన్, ఆలపాటి రాజా, గన్ని కృష్ణ, ప్రతిభా భారతి, పనబాక కృష్ణయ్య, చిక్కాల రామచంద్రరావు సీనియర్ నేతలను నియమించారు. ఈ కమాండ్ కంట్రోల్‌లో ఉన్న నేతలతో చంద్రబాబు, నారాలోకేష్‌లు జూమ్ యాప్ ద్వారా విషయాలను తెలుసుకుని పలు సూచనలు చేస్తున్నారు.

## వైసీపీ అవినీతి కోటను బద్దలుకొడతాం

● జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ



కోరుకొండ: వడ్డీల పేటలో బత్తుల బలరామకృష్ణ సమక్షంలో జనసేనలో చేరిన యువకులు

కోరుకొండ, మే8:రాష్ట్రంలోను, రాజానగరం నియోజకవర్గంలోను వైసీపీ అవినీతి కోటలను బద్దలకొట్టే సమయం ఆసన్నమైందని ప్రజలు స్పష్టమైన మార్పు కోరుకుంటున్నారని, గ్రామాల్లో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమికి వస్తున్న ఆదరణ ఇందుకు నిదర్శనమని బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాల్లో ఆయన బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి నాయకులు,గ్రామస్తులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. వైసీపీ ఇతర పార్టీ నాయకుల నుంచి అనేక గ్రామాల నుంచి టీడీపీ, జనసేనలోకి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు వచ్చి చేరారు. వీరందరికీ బలరామకృష్ణ జనసేన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

● **కోరుకొండలో జనసేనలోకి చేరికలు**

కోరుకొండ వడ్డీపేటకు చెందిన బీసీ సోదరులు మహిళలు బుధవారంరాత్రి జనసేన వైసీపీని జనసేనలో చేరారు. వీరందరికీ కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ జనసేన పార్టీ కండువాలువేసి సాదరంగా ఆహ్వానించారు. వందల సంఖ్యలో మహిళలు యువత జనసేన తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే నమ్మించి మోసం చేశారంటూ పలువురు బీసీ సోదరులు బలరామకృష్ణకు తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ఐదేళ్ల సంక్షేమం, అవినీతి, ఆరాచకపాలన అంతరం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రతి గ్రామంలోని 60నుంచి 70 శాతం కూటమి వైపే ఉందన్నారు. ఇటు బత్తుల బలరామకృష్ణ, అటు టీడీపీ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల్లో కోరుకొండ మండలానికి చెందిన వైసీపీ కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛంధంగా కూటమికి మద్దతు తెలిపారన్నారు. టీడీపీ నాయకులు మాతా సీతారాముడు, మాతా ప్రభు, కటకం చలం, వడ్డెర సంఘ నాయకులు పాల్గొన్నారు.

**కూటమి అభ్యర్థులను గెలిపించండి**

రాజానగరం నియోజకవర్గంలో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణకు గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కుమార్తె వందనాంబిక రాజానగరం మండలం హౌసింగ్ బోర్డుకాలనీలో కూటమి నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అదే విధంగారాజమహేంద్రంపార్లమెంట్ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న దగ్గుపాటిపురందేశ్వరికి కమలంగుర్తుపై ఓటు వేయాలన్నారు. నాసేన కోసం నా వంతు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, తోట ప్రత్యూషదేవి,తోట పవన్‌కుమార్, బత్తుల గోపాల కృష్ణ, తోటరాజు, కూటమి నాయకులతో కలిసి పలు గ్రామాల్లో ఇంటికి వెళ్లి నమూనా బ్యాలెట్ ప్రాంతాలను అందించి గాజుగ్లాసు, కమలంగుర్తుకు ఓటు వేసి బలరామకృష్ణను, పురందేశ్వరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.



కోరుకొండలో జనసేనలో చేరిన మహిళలు



కోరుకొండలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బత్తుల



హౌసింగ్‌బోర్డు కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న వందనాంబిక

### రైల్వే మహిళా పారిశుధ్యకార్మికుల జీతాల సమస్య

● 'ఆంధ్రజ్యోతి' కథనాన్ని సుమోటాగా స్వీకరించిన డీఎల్ఎస్ఏ.. నోటీసు జారీ

రాజమహేంద్రవరం, మే 8(ఆంధ్రజ్యోతి): రైల్వే మహిళా పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సుమోటాగా కేసు నమోదు చేసింది. రైల్వే మహిళా పారి శుధ్య కార్మికులకు ఐదునెలల నుంచీ జీతాలు ఇవ్వకపోవడాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలుగు లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. పొరుగు సేవల విధానంలో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు ఓ కాంట్రాక్టరు రెండు నెలలు, మరో కాంట్రాక్టరు మూడు నెలల జీతం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తుండడం, ఒకనెల జీతమైనా ఇవ్వాలని అభ్యర్థించిన కార్మికులను విధుల నుంచి తొలగిస్తామంటూ బెదిరించడాన్ని కథనాల్లో వివరించడం జరిగింది. రైల్వే అధికారుల నిర్లిప్తతను కూడా ప్రశ్నించడం జరిగింది. ఈ కథనాలను రాజమండ్రిలోని జిల్లా న్యాయ సేవాధికారం సంస్థ(డీఎల్ ఎస్ఏ) సుమోటాగా స్వీకరించి ప్రీ లిటిగే షన్ కేసు నెం.753/2023గా నమోదు చేసి ంది. కార్మికులు పనిచేస్తున్న రైల్వే హెల్త్ సెంటర్ అధికారులకు పారా లీగల్ వలంటీర్ ద్వారా డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాశ్‌బాబు నోటీ సు పంపించారు. ఈనెల 16న ఉదయం 10.30కు లోక్ అదాలత్ ముందు హాజరు కావాలని ఆదేశించారు.





### పారా లీగల్ వలంటీర్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

రాజమహేంద్రవరం, మే 8(ఆంధ్రజ్యోతి): జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన పారా లీగల్ వలంటీర్స్ పథకం కింద నియామకం నుంచి ఒక ఏడాదిపాటు సేవలు అందించడానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నివాసితుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ(డీఎల్ఎస్ఏ) కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాశ్‌బాబు తెలిపారు. 18ఏళ్లు నిండి పదోతరగతి లేదా తత్సమానమైన విద్యార్హత కలిగి ఉండాలన్నారు. మౌఖిక ఇంటర్వ్యూద్వారా ఎంపిక జరుగుతుందన్నారు. జూన్ 28వ తేదీలోపుగా దరఖాస్తులను అందజేయాలని ఆయన పేర్కొన్నారు. విశ్రాంత టీచర్లు, ప్రభుత్వోద్యోగులు, సీనియర్ సిటిజన్స్, ఎంఎస్‌డబ్ల్యు విద్యార్థులు, టీచర్లు, అంగన్వాడీ వర్కర్లు, డాక్టర్లు, పీజీఏయన్స్, న్యాయశాస్త్ర విద్యార్థులు, రాజకీయేతర వ్యక్తులు, సమాజ, ఎన్జీవో క్లబ్బుల్లోని సభ్యులు, గృహిణులు, సేవాదృక్పథం కలిగిన వ్యక్తులు తదితరులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు దగ్గరలోని మండల న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో సంప్రదించవచ్చని ప్రకాశ్ బాబు చెప్పారు. నిర్దేశిత దరఖాస్తు పత్రంలో మాత్రమే వివరాలను పొందుపరిచి ఇవ్వాలన్నారు.

## వైసీపీ పాలనలో సంక్షేమం కుంటుపడింది

● టీడీపీ, జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి





కొంతమూరులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేస్తున్న గోరంట్ల, ప్రచారంలో మాట్లాడుతున్న దృశ్యం



కడియంలో గోరంట్ల కుమార్తె శిరీష ప్రచారం

కడియం/రాజమహేంద్రవరంరూరల్, మే 8: వైసీపీ పాలనలో ఆంధ్ర రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడిందని, అభివృద్ధి, సంక్షేమం పూర్తిగా కుంటుపడిందని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. రూరల్ మండలం కొంతమూరులో గ్రామకమిటీ అధ్యక్షుడు దండమూడి ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన బీజేపీ శ్రేణులు కలిపి గ్రామంలో జంగాలకాలనీ, కళ్యాణ్‌నగర్, బీసీ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ ఐదేళ్ల నుంచి ఆంధ్రరాష్ట్ర ప్రజలు జగన్‌రెడ్డి కబంధ హస్తాలలో నలిగిపోతున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్రం బాగుపడాలంటే, సంక్షేమం అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడును సీఎం చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న తనకు తెలుగుదేశం-సైకిల్ గుర్తుపైనా, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థిని దగ్గుబాటి పురందేశ్వరికి బీజేపీ - కమలం గుర్తుపైనా ఓటేసి విజయం చేకూర్చాలని గోరంట్ల విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దండమూడి ప్రసాద్, మత్యేటి ప్రసాద్, మార్ని వాసు, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, దంటు విష్ణుమూర్తి, బొప్పన నానాజీ, కురుకూరి కిషోర్, దుద్దుపూడి రమేష్, ఉండవిల్లి బంగార్రాజు, గోక శ్రీను, బేసే నటరాజు, దండమూడి శ్రీహరి, సలీమ్, ఖాసిం, సయ్యద్ ఉమర్, వేమగిరి రాజు, యామన చిన్న, ఆకుమూరి అప్పన్న, అంగర రాజు, ఉల్లింగల శివ పాల్గొన్నారు.

### అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం : గోరంట్ల కుమార్తె శిరీష

అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని, సుపరిపాలన కావాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి కుమార్తె కంఠమనేని శిరీష కడియంలోని భాస్కరనగర్‌లో ఎన్నికల ప్రచారంలో అన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెలుగుబంటి ప్రసాద్, మండల అధ్యక్షుడు వెలుగుబంటి నాని, జనసేన నాయకులు చిలుకూరి నాగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మ, ముత్తాబత్తుల విజయకుమారి సారథ్యంలో కంఠమనేని శిరీష ప్రచారం నిర్వహించారు. జల్లి కృపారావు, వనుం సూరిబాబు, కింగ్‌మోజెస్, తామెళ్ళ అయ్యప్ప, కనికెళ్ల బుల్లియ్య, పోలిశెట్టి శేఖర్, రత్నరాజు, మోసిగంటి సత్యవతి, కె రత్నకుమారి, గవరమ్మ, కాకిలేటి సత్యవతి, జనసేననాయకులు ఉండమట్ల ప్రభాకర్, అడబాల రాజు, సంజీవ్, పవన్, మర్రి శంకర్, చల్ల అంజిబాబు, షేక్ అమీనా, అరుణచౌదరి, ప్రసాద్, నాగరాజు, పాల్గొన్నారు.

**ధవళేశ్వరం:** కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరికి, పార్లమెంట్ అభ్యర్థిగా పురందేశ్వరికి ఓట్లువేసి గెలిపించాలని కోరుతూ టీడీపీ నాయకులు గ్రామంలో పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈవీఎంలో మూడోస్థానంలో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ నమూనా ఈవీఎంలతో ఓటువేసే విధానం వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
గురువారం 9 మే 2024 



## ఎన్‌ఆర్‌ఐలు వస్తున్నారు..



ఈ సారి ఎన్నికల్లో విదేశాల్లో ఉంటున్న జిల్లాకు చెందిన వారు ఓటు వేసేందుకు ప్రత్యేకంగా స్వస్థలాలకు వస్తున్నారు. వీరు ముందుగానే టిక్కెట్లు రిజర్వ్ చేసుకుని విమానాల్లో వచ్చి ఓటు వేసి కుటుంబసభ్యులు, తల్లిదండ్రులతో వారం పది రోజులు గడిపేలా ఏర్పాట్లు చేసుకున్నారు. అమెరికా, ఇంగ్లండ్, ఐర్లాండ్, ఆస్ట్రేలియా, దుబాయ్‌తో పాటు గల్ఫ్ దేశాల నుంచి అధికంగా వస్తున్నారు. పిఠాపురం నియోజకవర్గానికి చెందిన వారే సుమారు వెయ్యి మంది వరకూ ఓటు వేసేందుకు స్వదేశానికి వస్తున్నట్టు చెబుతున్నారు. దీంతో జిల్లాలో ఉన్న రాజమహేంద్రవరం మధురపూడి ఎయిర్‌పోర్ట్ గత వారం రోజులుగా కిటకిటలాడుతోంది. రాష్ట్రంలో గత ఐదేళ్లల్లో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు, సంఘటనలు అందరినీ కలచివేయడంతో పాటు ఇలాగే ఉంటే మన భావిత రాల భవిష్యత్తు ఏమిటనే ఆలోచన అందరినీ ఓటు వేయాలనే సంకల్పం వైపు నడిపిస్తున్నట్టు పలువురు చెబుతున్నారు. గతంలో ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారు కేవలం 20 నుంచి 40 శాతం మంది మాత్రమే వచ్చి ఓటు వేసేవారు. ఈసారి అది 80-90 శాతం వరకూ ఉంటుందని అంచనా.

### ఎన్నికల కోసం ఆర్టీసీ బస్సులు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ నుంచి రాష్ట్రానికి తరలివచ్చే ఓటర్ల కోసం ఆర్టీసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఈనెల 9వ తేదీ నుంచి సికింద్రాబాద్-హైదరాబాద్ ప్రాంతాల నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు ఈ స్పెషల్ సర్వీసులు ప్రారంభమవుతున్నాయి. ముందుగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఓటర్లను ఇక్కడకు తీసుకురానున్నారు. 13న పోలింగ్ ముగిసిన తర్వాత కూడా మరో రెండు, మూడు రోజులు ఈ ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ స్పెషల్ సర్వీసులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తున్నారు. హైదరాబాద్‌కు రెగ్యులర్‌గా నడిచే సర్వీసులకు ఈ స్పెషల్ సర్వీసులు అదనం కానున్నాయి. స్పెషల్ సర్వీసులకు టిక్కెట్ ధరలు సాధారణంగానే ఉంటాయని, అదనపు చార్జీలు వసూలు చేయట్లేదని ఆర్టీసీ డీఎం షబ్నం తెలిపారు.

### ప్రత్యేక బస్సుల ఏర్పాటు

వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు హైదరాబాద్ కేంద్రంగా ఉన్న తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ సహా వివిధ అసోసియేషన్లు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశాయి. పిఠాపురంలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పోటీ చేస్తున్న నేపథ్యంలో ఐటీతో వివిధ సంస్థల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న ఉద్యోగులు తమ సొంత ఖర్చులతో కార్లు, ఇతర వాహనాలను ఓటు వేసేందుకు వచ్చే ఉద్యోగస్తుల కోసం ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే వీరితో వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసుకుని సమాచారాన్ని పంచుకుంటున్నారు.

### ప్రైవేటు బస్సుల చార్జీలు భారీగా పెంపు

రైళ్లల్లో రిజర్వేషన్లు ఫుల్ కావడంతో ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు బస్సు చార్జీలను భారీగా పెంచేశారు. గతంలో రూ.750 నుంచి రూ.1,000 వరకు ఉన్న చార్జీలు ఇప్పుడు రూ.2,100 నుంచి రూ.3 వేల వరకూ పెరిగాయి. ఈ ధరల్లో కూడా టిక్కెట్‌లు అందుబాటులో ఉండని పరిస్థితి ఉంది. హైదరాబాదు నుంచి రాజమహేంద్రవరానికి సాధారణ రోజుల్లో రూ.3,500 ఉన్న విమాన టిక్కెట్ ధర 10,11,12 తేదీల్లో బుధవారం సాయంత్రానికి రూ.7,900 నుంచి రూ.9,000 వరకూ ఉన్నాయి. ఇవి మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రైళ్లు, బస్సుల్లో తిరుగు ప్రయాణానికి టిక్కెట్లు అందుబాటులో లేకపోవడంతో ఎక్కువ మంది సొంత వాహనాలపై వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. రెండు, మూడు కుటుంబాలు కలిసి ఒకే వాహనంలో వచ్చే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పోలింగ్ రోజున మాత్రం రిజర్వేషన్లు ఖాళీ ఉండడం గమనార్హం. ఉమ్మడి జిల్లాల్లోని ముఖ్యంగా సామర్లకోట, కాకినాడ, రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్‌కి 13, 14 తేదీల్లో విపరీతమైన రద్దీ ఉంది.

# ఇద్దరు మంత్రులకూ.. ముచ్చెమటలు

## ఫ్యాన్ గాలి వీయక ఉక్కబోత

- గోపాలపురంలో తానేటి వనిత.. రూరల్‌లో వేణు ఎదురీత
- డీలాపడుతున్న వైసీపీ అభ్యర్థులు
- దూసుకుపోతున్న కూటమి
- జిల్లాలో రాజకీయం రసవత్తరం


మంత్రి వేణు
మంత్రి వనిత

(రాజమహేంద్రవరం -ఆంధ్రజ్యోతి)

జిల్లాలో మంత్రులకు ముచ్చెమటలు పడుతున్నాయి. ఐదేళ్ల పాటు అధికారం అనుభవించిన రాష్ట్రం హోంమంత్రి తానేటి వనిత, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుకు తమ నియోజకవర్గాల్లో ఎదురీత తప్పడం లేదు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత కనిపిస్తుంది. ఉద్యోగులంతా వన్‌సైడ్‌గా కూటమికి అనుకూలంగా పోస్టల్ బ్యాలెట్ ఓటేసినట్టు ప్రచారం సాగడమే దానికి ఉదాహరణ. ఈ నేపథ్యంలో జిల్లాలోని వైసీపీ అభ్యర్థులకు ఉక్కబోతతో పాటు ముచ్చెమటలు పడుతున్నాయి.ఇక ఎన్నికలకు మూడే రోజుల సమయం ఉంది. ఈ నెల 11వ తేదీ సాయంత్రంతో ప్రచారం నిలిపివేయాలి.దీంతో వైసీపీ అభ్యర్థులు ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి మేనిఫెస్టో ప్రజల భుజం తట్టగా.. వైసీపీ మేనిఫెస్టో చతికిలపడిన సంగతి తెలిసిందే. దీంతో పాటు సీఎం జగన్ విధానాలకు అన్ని వర్గాల ప్రజలు విసిగివేసారిపోయారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని మంత్రులతో పాటు వైసీపీ ఎమ్మెల్యేలంతా ఎదురీదక తప్పడం లేదు. జిల్లాలో రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థిగా కూటమి నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటు పురందేశ్వరి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆమె ఇప్పటికే ప్రజల మనసులు చూరగొన్నారు. జనం నోట ఆమె మాటే వినిపిస్తోంది. దీంతో వైసీపీ అభ్యర్థి డా.గూడూరి శ్రీనివాస్ వెనకబడినట్టే. ముఖ్యంగా కొవ్వూరు నుంచి వైసీపీ అభ్యర్థిగా గెలిచి, రాష్ట్ర హోంమంత్రిగా ఉన్న తానేటి వనిత ప్రస్తుతం గోపాలపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. కొవ్వూరులో గ్రూపు తగాదాల వల్ల ఆమెను అక్కడకు పంపారు. కానీ అక్కడా ఆదరణ కనిపించడం లేదు. మంగళవారం రాత్రి నల్లజర్లలో వైసీపీ ర్యాలీలో భాగంగా కొందరు వైసీపీ కార్యకర్తలు టీడీపీ సీనియర్ నేత ముళ్లపూడి బాపిరాజు ఇంటి ముందు కవ్వింపు చర్యలకు దిగడం పెద్ద ఘర్షణకు దారితీసింది. అప్పటికి హోం మంత్రి వనిత అందుబాటులో ఉన్నా పట్టించుకోలేదు. వైసీపీ మళ్లీ వస్తే ఇటువంటి కవ్వింపు చర్యలు తప్పవని.. శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు బలంగా నమ్ముతున్నారు. గోపాలపురం టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు వైపే ఓటర్లు చూస్తున్నారు. దానికి తోడు సీనియర్‌నేత ముళ్లపూడి బాపిరాజు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. జనసేన అండగా ఉంది. ఇక రాజమండ్రి రూరల్ నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి చెల్లుబోయిన వేణు కూడా ఎదురీదుతున్నారు. ఆయన స్థానికుడు కాకపోవడంతో పాటు, వైసీపీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఇబ్బందిగా మారింది. సిట్టింగ్ ఎమ్మెల్యే, తెలుగుదేశం అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరికి మంచి వాడనే పేరుంది. పైగా జనసేన, బీజేపీ మద్దతు ఉంది.దీంతో ఆయన ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. రాజమండ్రి సిటీలో టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి వాసు, వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ పోటీపడుతున్నారు. భరత్‌కు సిటీలో గ్రూపు తగాదాలు ఉన్నాయి. టీడీపీ అభ్యర్థి వాసుకు అన్నివర్గాల మద్దతు లభిస్తోంది. జనసేన, బీజేపీ కేడర్ కలిసివస్తోంది. రాజానగరంలో జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ, వైసీపీ అభ్యర్థి జక్కంపూడి రాజా మధ్యనే పోటీ ఉంది.ఆర్భాటమే కానీ అభివృద్ధి లేకపోవడంవల్ల రాజాకు కలిసి రావడంలేదు. వైసీపీపై ఉన్న వ్యతిరేకత జనసేన అభ్యర్థికి లాభంగా మారింది. టీడీపీ కేడర్ కూడా కలిసిపనిచేయడంతో మరింత బలం చేకూరింది. అనపర్తిలో వైసీపీ అభ్యర్థి డా.సూర్యనారాయణరెడ్డిపై వ్యతిరేకత పెరిగింది. కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి సానుభూతి పెరిగింది.నిడదవోలులో కూటమికి చెందిన జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ బాగా బలపడ్డారు. మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, పార్టీ శ్రేణులంతా సహకరిస్తున్నాయి.లోపాయికారిగా పనిచేసేవారు అనేక మంది ఉన్నారు. కూటమి అభ్యర్థిని ఎదుర్కోవడం వైసీపీ అభ్యర్థి శ్రీనివాసనాయుడుకు సాధ్యం కావడంలేదు.వైసీపీ పట్ల వ్యతిరేకత వల్ల కూడా ఆయన వెనకబడ్డారు.కొవ్వూరులో కూటమి టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు జోష్ మీద ఉన్నారు. పారిశ్రామికవేత్త పెండ్యాల అచ్చిబాబుతో పాటు పార్టీ కేడర్ తోడుగా ఉంది. వైసీపీలో విబేధాలు కలిసివస్తు న్నాయి. దీంతో వైసీపీ అభ్యర్థి తలారి వెంకట్రావుకు ఇబ్బందికర పరిస్థితులేర్పడ్డాయి.

# ఊరెళ్లాలి.. ఓటెయ్యాలి!

## ఓట్ల పండుగకు వస్తున్నారు..




ఊరెళ్లాలి..ఓటెయ్యాలి..
అందరి ఆశ ఇదే.. గోదావరి జిల్లా వాసులంతా ఎక్కడెక్కడో స్థిరపడ్డారు.. వ్యాపారాలు.. ఉద్యోగాలు చేసుకుంటూ సుదూరంగా ఉండిపోయారు. ఒక్క మలికిపురం నియోజకవర్గం నుంచే సుమారు 6వేల మంది హైదరాబాద్‌లో ఉన్నట్టు సమాచారం.. దాదాపు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల పరిధిలోని 22 నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి..అమెరికా, ఆస్ట్రేలియా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో స్థిరపడ్డారు.. అయితే ఈ నెల 13వ తేదీన పోలింగ్ కావడంతో ఆయా ప్రాంతాల నుంచి తిరిగి స్వగ్రామాలకు చేరుతున్నారు. ఇప్పటికేరైళ్లు, బస్సులు, విమానాలకు రిజర్వేషన్లు ఫుల్ అయిపోయాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కొంతమంది మాత్రం తమ సొంత వాహనాల్లో తరలివస్తున్నారు. ఎన్నడూ లేనిది సంక్రాంతికి పండుగకు వచ్చినట్టు ఓట్ల పండుగకు ఊరెళ్లాలి..ఓటెయ్యాలి అంటూ పెద్ద ఎత్తున పల్లెబాట పట్టారు.

- పల్లెకు పోదాం.. ఓటును వేద్దాం చలోచలో..
- తెలంగాణ నుంచి తరలివస్తున్న ఓటర్లు
- హైదరాబాద్, బెంగళూరు, చెన్నై రైళ్ల రిజర్వేషన్లు ఫుల్
- స్వస్థలాలకు వచ్చేందుకు ఎన్‌ఆర్‌ఐల ఆసక్తి
- బస్సు చార్జీలు పెంపు
- విమాన చార్జీలు అంతే
- పలు నియోజకవర్గాల్లో వలస ఓటర్లకు ప్రత్యేక బస్సులు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)/పిఠాపురం/ముమ్మిడివరం /రాజమహేంద్రవరం అర్బన్, మే 8: అన్ని రూట్లు ఓటు వైపే వస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారితో పాటు విదేశాల్లో స్థిరపడిన ప్రవాసాంధ్రులు సైతం ఓటు వేసేందుకు స్వస్థలాలకు వచ్చేస్తున్నారు. గతంలో జరిగిన ఎన్నికలతో పోల్చుకుంటే ఇలా వచ్చేవారి సంఖ్య రెండు రెట్ల కంటే అధికంగా ఉండే అవకాశం ఉంది. ఇప్పటికే రైళ్లల్లో రిజర్వేషన్లన్నీ ఫుల్ కాగా బస్సు, విమాన టిక్కెట్ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. కొన్ని అసోసియేషన్లు ఇప్పటికే ఉద్యోగుల కోసం ఉచితంగా బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించినా అవి పూర్తిస్థాయిలో సరిపోవడం లేదు. వీటితోపాటు ప్రధాన పార్టీల అభ్యర్థులు హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి వలస ఓటర్లపై దృష్టిసారించి ప్రత్యేకంగా బస్సులు పురమాయిస్తున్నట్టు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారడం, ఏపీని కాపాడుకోవాలన్న లక్ష్యం ప్రతి ఒక్కరిలోనూ అధికమైన నేపథ్యంలో వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల రీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఈసారి స్వస్థలాల్లో ఓటు వేయాలనే కృతనిశ్చయానికి వచ్చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి అత్యధికంగా హైదరాబాద్, సికింద్రాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబయి, పుణే తదితర ప్రాంతాల్లో ఎక్కువగానే ఉన్నారు. ప్రవాసాంధ్రుల ఓట్లు కూడా ఈ ఎన్నికల్లో కీలకంగా మారాయి. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఫోన్ల ద్వారా వీరిని సంప్రదించి ఓటు వేసేందుకు రావాలని కోరారు. ఇప్పటికే వీరు ఓటు వేసేందుకు స్వస్థలాలకు రావాలని నిర్ణయించుకోవడం, శని, ఆదివారాలు సెలవు కావడం, పోలింగ్ జరిగే మే 13న సెలవు ప్రకటించడంతో ఇంటికి వచ్చి మూడు రోజులు గడిపినట్టు ఉంటుందని అందరూ ప్రయాణాలకు సిద్ధమయ్యారు.

### రైళ్లన్నీ ఫుల్

13న పోలింగ్ కావడంతో వచ్చే వారంలో రైళ్లలో రిజర్వేషన్లు ఇప్పటికే నిండుకున్నాయి. తెలంగాణలోని హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాజమహేంద్రవరం, సామర్లకోట, పిఠాపురం, అన్నవరం, తుని వచ్చే రైళ్లల్లో రిజర్వేషన్లు అన్నీ ఇప్పటికే ఫుల్ అయ్యాయి. చెన్నై, బెంగళూరు నుంచి వచ్చే రైళ్లల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఎన్నికల పోలింగ్ 13వ తేదీ కాగా.. 11న రెండో శనివారం, 12న ఆదివారం సెలవులు కలిసి రావడంతో సికింద్రాబాద్ నుంచి 10వ తేదీ నుంచి జిల్లాకు వచ్చే రైళ్లలో రిజర్వేషన్లు అయిపోయాయి. 10,11,12 తేదీల్లో వందే భారత్ 170, విశాఖ వందేభారత్ 133, షాలిమార్ వీక్లీ 172, షిర్డీ 120 వెయిటింగ్ లిస్ట్ ఉంది. ఉమ్మడి జిల్లావాసులు హైదరాబాద్‌కి ఎక్కువగా రాకపోకలు సాగించే గోదావరి, ఫలక్‌నుమా, గౌతమి ఎక్స్‌ప్రెస్‌ల్లో 400 వెయిటింగ్ లిస్ట్ ఉండగా.. 11, 12, గౌతమికి రిజర్వేషన్లు లేవు. కోకనాడ ఎక్స్‌ప్రెస్ వెయిటింగ్ లిస్ట్ 180 దాటింది. గరీబ్‌రథ్‌కు 10న అసలు రిజర్వేషన్లే లేవు. 11న 300, 12న 295 వెయిటింగ్ లిస్టు ఉంది. కోణార్క్‌కి 12 వరకు రిజర్వేషన్లు అయిపోయాయి.

### వలస ఓటర్లపై ప్రత్యేక దృష్టి

ప్రస్తుత ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు, వైసీపీ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొని ఉండడంతో అభ్యర్థుల విజయాన్ని ప్రభావితం చేయడంలో వలస ఓటర్లు కీలకం కానున్నారు. దీంతో వలస ఓటర్లపై దృష్టి సారించిన అభ్యర్థులు తమకు అనుకూలమైన ఓటర్లను కూడగట్టే ప్రయత్నాలు చేపట్టారు. ఉభయ గోదావరి జిల్లాల నుంచి తెలంగాణలోని హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ ప్రాంతాలకు జీవనోపాధికి వలస వెళ్లిన వారు ఉన్నారు. సికింద్రాబాద్, హైదరాబాద్‌ల్లో అధికంగా ఉంటున్నారు. టిఫిన్ సైకిళ్లు, హోటళ్లు, ఇళ్లల్లో పనులు, అపార్టుమెంట్లలో, భవన నిర్మాణ కార్మికులు, చిన్న ఉద్యోగాలు చేస్తూ ఎక్కువ మంది జీవిస్తున్నారు. మరికొందరు వ్యాపారాలు చేస్తున్నారు. ఈ వలస ఓటర్లను రప్పించే ప్రయత్నాలు ఆయా నియోజకవర్గాల అభ్యర్థులు ముమ్మరం చేశారు. సామాన్య ఓటర్లకు ప్రత్యేక బస్సులు, ప్యాకేజీలు సిద్ధం చేస్తున్నారు. అక్కడి నుంచి వచ్చే ఓటరుకు బస్సు చార్జీలు చెల్లిస్తున్నట్టు సమాచారం. ఉభయ గోదావరి జిల్లాల్లోని ఒక్కో నియోజకవర్గంలో 8వేల మందికిపైగా వలస ఓటర్లు తెలంగాణలో ఉండడంతో వారి ఓట్లు అభ్యర్థి గెలుపుకు కీలకమయ్యే అవకాశం గెలిపిస్తుంది. దీంతో ఆయా పార్టీలు సానుకూల ఓటర్లను ఓటింగ్‌కు రప్పించే చర్యలు చేపట్టారు.



### నెల కిందటే ప్లాన్ చేసుకున్నా...

నా పేరు వంశీ.. మాది అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం.. నేను బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నా.. నెల కిందటే ఎన్నికలకు వచ్చేందుకు ప్లానింగ్ చేసుకున్నా.. అందుకే ముందస్తుగా రిజర్వేషన్ చేయించుకున్నా.. నేను బుధవారం రావులపాలెం వచ్చేశా.. నాతో పాటు రాజమహేంద్రవరం, తునికి చెందిన స్నేహితులు ఉన్నారు.. 12వ తేదీకి వచ్చేందుకు ప్లానింగ్ చేసుకున్నారు. అయితే వారికి రిజర్వేషన్ లేదు.. ఎలా వస్తారో చూడాలి మరి.

- గంగిదేశి వంశీ మణికంఠ, రావులపాలెం


చెత్త ఎక్కడిదో : ఇటీవల అభివృద్ధి చేశామని చెబుతున్న కంబాల చెరువు పార్కులో ఇలా...



# ఇదేనా అభివృద్ధి!

- గంట వర్షానికే నీట మునిగిన రాజమండ్రి
- వైసీపీ చేసిన షోతో నగరవాసుల ఇక్కట్లు

రాజమహేంద్రవరం సిటీ, మే 8 : అభివృద్ధి అంటే భరత్.. ఇవీ గతంలో రాజమహేంద్రవరాన సందుసందునా కనిపించే బోర్డులు.. అయితే ఆ అభివృద్ధి ఏంటో మంగళవారం మధ్యాహ్నం కురిసిన ఒక గంట భారీ వర్షానికే తేలిపోయింది. ఎందుకంటే ఆ వర్షానికి నగరం మంతా జలమయమైపోయింది.. ఎన్నడూ లేనిది ఏకంగా ఒక కారే కొట్టుకుపోయింది. అభివృద్ధి పేరుతో షో చేయడంతో నగరంలో దాదాపు అన్ని ప్రాంతాలు నీటమునిగాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గతంలో కొన్ని పాంతాలు మాత్రమే నీట మునిగేవి.. అయితే వైసీపీ ఎంపీ భరత్ చేశానని చెప్పుకుంటున్న అభివృద్ధికి నగరమంతా జలమయమైంది. దీంతో చెత్త పెద్ద ఎత్తున రోడ్డెక్కింది. నగర పారిశుధ్య కార్మికులకు పోస్టల్ బ్యాలెట్ సెంటర్లలో డ్యూటీలు వేయడంతో కార్పొరేషన్ పారిశుధ్య విభాగం అధికారులు అదనంగా 50 మంది కూలీలను పెట్టి నగరంలో కృష్ణనగర్, తుమ్మలావ, రామచంద్రరావుపేట, కంబాలచెరువు, టీటీడీ రోడ్డు, వైజంక్షన్, హైటెక్ బస్టాండ్, కోరుకొండ రోడ్డు, స్వతంత్ర హాస్పటల్ రోడ్డు, దానవాయిపేట, ప్రకాష్ నగర్, తిలక్‌రోడ్డు, ఆర్‌టీసీ కాంప్లెక్స్ రోడ్డు, ఫారెస్ట్ కల్యాణ మండపం రోడ్డు, లలితనగర్ ,శ్రీరామ్ నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు, చెత్త తొలగింపు పనులు ,రోడ్డును శుభ్రం చేయించే పనులు చేయిస్తున్నారు. ఆయా పనులను శానిటరీ సూపర్‌వైజర్ ఇంద్రగంటి శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు. నగరంలో పలు ప్రాంతాల్లో కూలిన చెట్లు సంబంధిత శాఖ అధికారులు తొలగించాలి.దీంతో చెట్ల తొలగింపు పనులు ఆలస్యం అవుతున్నాయి.

### అభివృద్ధికి అర్థం ఇదేనా భరత్‌రామ్..



రాజమహేంద్రవరాన్ని అభివృద్ధి చేశానని చెప్పుకుంటన్న భరత్ రామ్ మాటలకు అర్థం నిన్నటిరోజు కురిసిన వర్షంతో ప్రజలందరికి పూర్తిగా అర్థమైంది. నగరంలో అనాలోచితంగా పనులు చేస్తున్నారని.. అభివృద్ధి కాదు సుందరీకరణ మాత్రమేనని పదేపదే చెబుతూనే ఉన్నాం. గొప్పగా అభివృద్ధి చేశామని డబ్బాకొట్టిన భరత్ రామ్ మంగళవారం వర్షానికి ప్రజలు పడిన ఇబ్బందులు చూసి సిగ్గుపడాలి. - **ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎమ్మెల్సీ**

### వైసీపీ అభివృద్ధి తేలిపోయింది..



రాజమహేంద్రవరంలో మంగళవారం కురిసిన వర్షం దెబ్బకు తెలిసింది నగరంలో వైసీపీ చేసిన అభివృద్ధి ఏమిటో..రాజమహేంద్రవరం పట్టణాన్ని అభివృద్ధి చేసేశామని ఏవో గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ నేతలు ఇకనైనా కళ్లు తెరవాలి. ఎన్నడూ లేనిది నగరం నీట మునిగింది. నాలుగు రాళ్లు వేసి నాలుగు లైట్లు పెట్టి అభివృద్ధి చేసేశామని గొప్పలు చెప్పుకునే వైసీపీ పాలకుల డొల్లతనం నిన్నటిరోజున బయటపడింది.- **గన్నికృష్ణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

## జిల్లాలో 1577 పోలింగ్ కేంద్రాలు

8

జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత, ఎస్పీ జగదీష్

## నల్లజర్లలో వైసీపీ కవ్వింపు చర్యలు

టీడీపీ నాయకుడిపై దాడి
కేసు పెట్టిన మంత్రి వనిత

- 7లో

## ఓటర్లకు భద్రత కల్పించాలి

8

# ఐదేళ్లలో విచ్చలవిడిగా అవినీతి పెరిగింది

## ఎంపీ అభ్యర్థిని దగ్గుబాటి పురందేశ్వరి, నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గేష్

నిడదవోలు, మే 8 : రాష్ట్రంలో ప్రజలకు కేంద్ర ఇచ్చిన నిధులను కలుపుకుని పూర్తిగా రాష్ట్రమే ఇస్తున్నట్టుగా బటన్ నొక్కుతున్న వ్యక్తి జగన్ అని రాజమండ్రి ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. నిడదవోలు మండలం కోరుమామిడి, కాటకూటేశ్వరం, తాడిమళ్ళతిమ్మరాజుపాలెం గ్రామాల్లో బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. జగన్ మీరు ఎన్నిసార్లు బటన్ నొక్కుతున్నారో తెలియజేసేకంటే మీరు పక్కకు ఎంత నొక్కేస్తున్నారో తెలియచేస్తే బాగుంటుందన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయిందన్నారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి బడుగు బలహీన వర్గాలకు సమాజానికి సేవ చేయడానికి ఏర్పడింద న్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో అభివృద్ధిసంక్షేమం సమాంతరంగా జరగాలంటే ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావా లన్నారు. మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ మన రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా అభివృద్ధి ఫలాలు అందరికి అందాలన్నా కూటమి ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపైనా, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్‌కు గాజు గ్లాసు గుర్తుపైనా ఓట్లు వేసి అఖండ విజయం చేకూర్చాలన్నారు.ఈ ప్రచారానికి ముందు తిమ్మరాజు పాలెం కోట సత్తెమ్మ ఆలయంలో పురందేశ్వరి, కందుల దుర్గేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ ప్రచారంలో బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ,కొమ్మిన వెంకటేశ్వరరావు, రంగా రమేష్, బండి సత్యనారాయణ. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


నిడదవోలులో రోడ్ షో చేస్తున్న కూటమి ఎంపీ అభ్యర్థిని పురందేశ్వరి, ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్

# పోస్టల్ బ్యాలెట్ ఓటుకు పోటెత్తారు..

రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి, మే 8 :జిల్లాలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునేందుకు పోటీపడ్డారు. గతంలో ఎన్నడూ లేనంతా స్పందించారు. జిల్లాలో బుధవారం మూడో రోజు పోలింగ్ జరిగింది. పోలీసులు, సచివాలయ ఉద్యోగులు, ఇరిగేషన్, ఉపాధ్యాయులు ఇతర ఎన్నికల డ్యూటీలో ఉన్న వారు కూడా ఓటు వినియోగించుకున్నారు. రాజమహేంద్రవరం సిటీలో ఇప్పటి వరకూ 4257 మంది, రాజమహేంద్రవరం రూరల్ 2519, రాజానగరం 1561 మంది ఓటు వినియోగించుకున్నారు. అనపర్తి 2025, కొవ్వూరు 1252, నిడదవోలు 2458, గోపాలపురం 2649 ఓటేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వెళ్లిన గోపాలపురం మండలం సంజీవపురం గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ మడకం గంగారత్నం ఓటు వేసేందుకు లైన్‌లో నిలబడి అమాంతం కుప్పకూలిపోయారు. హుటాహుటిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేఎల్.శివజ్యోతి సొమ్మసిల్లిపడిన మహిళ వద్దకు వచ్చి తన వాహనంలో సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. చికిత్స పొందిన అనంతరం ఆమె మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు ఎక్కువ మంది రావడంతో నాలుగు లైన్లు కిక్కిరిసిపోయాయని అన్నారు.షుగర్‌తో బాధపడుతున్న తాను ఉక్కబోతకు గురై సొమ్మసిల్లి ప డిపోయానన్నారు.


పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వచ్చి పడిపోయిన వృద్ధురాలికి ఆసుపత్రిలో చికిత్స

# తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

## రేపటి వరకూ ఇంటర్ ఫీజు గడువు

రాజమహేంద్రవరం, మే 8(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ అడ్వాన్సు సప్లిమెంటరీ-2024 పరీక్షలకు ఫీజు చెల్లించని విద్యార్థులు తత్కాల్ స్కీం కింద రూ.3 వేల అపరాధ రుసుముతో ఆన్‌లైన్‌లో ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం 3గంటల లోపుగా దరఖాస్తు చేసుకోవచ్చని ఇంటర్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఎన్ఎస్‌వీఎల్ నరశింహం తెలిపారు. ఈ స్కీంలో ఫీజు చెల్లించిన విద్యార్థులకు జిల్లా కేంద్రంలోనే పరీక్ష నిర్వహిస్తారన్నారు. ఈ మేరకు ప్రిన్సిపాల్స్ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పారా లీగల్ వలంటీర్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ప్రకాశ్ బాబు

రాజమహేంద్రవరం, మే 8(ఆంధ్రజ్యోతి): జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన పారా లీగల్ వలంటీర్స్ పథకం కింద నియామకం నుంచి ఒక ఏడాదిపాటు సేవలు అందించడానికి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నివాసితుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాశ్‌బాబు తెలిపారు. 18ఏళ్లు నిండి పదో తరగతి లేదా తత్సమానమైన విద్యార్హత కలిగి ఉండాలన్నారు. మౌఖిక ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక జరుగుతుందన్నారు. జూన్ 28వ తేదీలోపు దరఖాస్తులను అందజేయాలని ఆయన పేర్కొన్నారు. విశ్రాంత టీచర్లు, ప్రభుత్వోద్యోగులు, సీనియర్ సిటిజన్స్, ఎంఎస్‌డబ్ల్యు విద్యార్థులు, టీచర్లు, అంగన్వాడీ వర్కర్లు, డాక్టర్లు, ఫిజీషియన్స్, న్యాయశాస్త్ర విద్యార్థులు, రాజకీయేతర వ్యక్తులు, సమాజిక, ఎన్‌జీవో క్లబ్బుల్లోని సభ్యులు, గృహిణులు, సేవాదృక్పథం కలిగిన వ్యక్తులు తదితరులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు దగ్గరలోని మండల న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో సంప్రదించవచ్చని ప్రకాశ్ బాబు చెప్పారు. నిర్దేశిత దరఖాస్తుపత్రంలో మాత్రమే వివరాలను తెలియజేయాలన్నారు.

## ఓటర్లకు భద్రత కల్పించడమే ప్రథమ కర్తవ్యం

ట్రైనీ ఐపీఎస్‌లకు ఎస్పీ జగదీష్ దిశానిర్దేశం



ట్రైనీ ఐపీఎస్‌లకు దిశానిర్దేశం చేస్తున్న ఎస్పీ జగదీష్

రాజమహేంద్రవరం, మే 8(ఆంధ్రజ్యోతి): ఎన్నికల నేపథ్యంలో 8మంది ట్రైనీ ఐపీఎస్‌లను జిల్లాకు కేటాయించారు. నియోజకవర్గాల్లో పలు బాధ్యతలను వారు పర్యవేక్షించనున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల విధుల నిర్వహణ గురించి ఎస్పీ జగదీశ్ వారికి వివరించారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి భద్రత కల్పించడమే ప్రథమ కర్తవ్యంగా విధులు నిర్వహించాలని చెప్పారు. అవాంఛనీయ సంఘనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం నడుచుకోవాలన్నారు. నియమావళిలోని నిబంధనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించడానికి వీల్లేదని ఎస్పీ చెప్పారు.

# జిల్లాలో 1577 పోలింగ్ కేంద్రాలు



సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్, ఎస్పీ

- మార్గదర్శకాలకు అనుగుణంగా లెక్కింపునకు ఏర్పాట్లు
- పోలింగ్‌బూత్‌ల వారీగా భద్రతకు సిబ్బంది నియామకం
- జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత, ఎస్పీ జగదీష్
- ఎన్నికల పరిశీలకులతో సమీక్షా సమావేశం

దివాన్‌చెరువు, మే 8: జిల్లాలోని 1577 పోలింగ్ కేంద్రాల వద్ద నిర్వహించే భద్రతా ఏర్పాట్లు, అందుకు అనుగుణంగా అక్కడ సిబ్బంది నియామకంపై తీసుకున్న చర్యలపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.మాధవీలత, ఎస్పీ పి.జగదీష్ కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆవరణలో ఎన్నికల సాధారణ పరిశీలకులు పోలింగ్ ముందు రోజున, పోలింగ్ రోజున (ఈ నెల 12,13 తేదీల్లో) అనంతరం స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ మాధవీలత, ఎస్పీ జగదీష్‌లతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం, కమల్‌కాంత్ సరోచ్, పోలీస్ పరిశీకుడు బలరాం మీనాలకు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద నిర్వహించే భద్రత ఏర్పాట్లు, అక్కడ సిబ్బంది నియామకంపై తీసుకున్న చర్యలపై కలెక్టర్, ఎస్పీ వివరించారు. పోలింగ్ అనంతరం అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన బ్యాలెట్ యూనిట్లను నన్నయ విశ్వవిద్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయా నియోజకవర్గాల స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేశామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తున్నామని, అందుకు అనుగుణంగా లెక్కింపు కోసం టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా టేబుల్స్ ప్రత్యేక మార్గాలు ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లాలోని 19 మండలాలు, మూడు పురపాలక సంఘాల పరిధిలో ఉన్న 1513 పోలింగ్ కేంద్రాల్లో భద్రత సిబ్బందిని, ఇతర అనుబంధశాఖల ఉద్యోగులను నియమించినట్టు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా భద్రతా ఏర్పాట్లు విషయమై కార్యాచరణ వివరించారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాట్లు తీరును పరిశీలించారు. ఇందుకోసం సిబ్బందిని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. లెక్కింపు కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు సేవలందిస్తారని చెప్పారు.

### డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు

కొవ్వూరు, మే 8: సార్వత్రిక ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాటు చేపట్టాలని కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. బుధవారం కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. కొవ్వూరులో సంస్కృత ఉన్నత పాఠశాల, నిడదవోలులో ప్రభుత్వ జూనియర్ కళాశాల, గోపాలపురం బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలను కలెక్టర్ మాధవీలత అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 12న((పోలింగ్ ముందురోజు) ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ పంపిణీ, 13న (పోలింగ్ రోజు)న నిర్వహించవలసిన ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు రూట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ సరఫరా చేయడంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. రూట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ వాహనాల ద్వారా తరలించే రూట్ మ్యాప్‌ను అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద ఏర్పాట్లపై సమీక్షించారు. 12వ తేదీ సాయంత్రంలోగా నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్ తరలింపు పూర్తిచేయాలన్నారు. 13న పోలింగ్ ముగిసిన తరువాత దివాన్‌చెరువు పరిధిలోని నన్నయ యూనివర్శిటీ ఆవరణలో నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లకు ఈవీఎంలను తరలించే క్రమంలో తీసుకోవలిసిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు కొవ్వూరు సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, గోపాలపురం ఆర్వో కేఎల్ శివజ్యోతి, నిడదవోలు ఆర్వో ఆర్‌వీ రమణనాయక్ తదితరులు పాల్గొన్నారు.



గోపాలపురం గురుకు పాఠశాలలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు

గోపాలపురం, మే 8: ఎన్నికల విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోమని కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. గోపాలపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి అప్పగించిన పనిని వారు సమర్థవంతంగా పని చేయాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిని ఎన్నికల అనంతరం విధుల నుంచి తప్పిస్తామని మండిపడ్డారు. ప్రస్తుతం గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల సిబ్బంది పనితీరు సక్రమంగా లేదన్నారు. అసంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరులో లోపం ఎక్కడ ఉందో తనకు తెలుసునని, పనితీరు మార్చుకోకపోతే చర్యల తప్పవని కలెక్టర్ అన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసిన మహిళా ఓటర్లతో ఆమె మాట్లాడుతూ బ్యాలెట్ ఓటు వేసి సంతోషంగా ఉన్నారా అంటూ అడిగి ఇదే స్ఫూర్తితో ఎన్నికలకు విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్‌వో కేఎల్ శివజ్యోతి, తహశీల్దార్ వనజాక్షి, డీటీ ఎస్.కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

# అరాచక పాలనను అంతమొందించాలి




ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడిని కలిసిన తెలుగు ప్రొఫెషనల్ వింగ్ సభ్యులు

- తెలుగు ప్రొఫెషనల్ వింగ్స్ సభ్యులు
- కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

కొవ్వూరు, మే 8: రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న జగన్మోహనరెడ్డికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని తెలుగు ప్రొఫెషనల్ వింగ్స్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉన్నత చదువులు చదివి వివిధ రంగాల్లో ఉద్యోగాలు నిర్వహిస్తున్న ప్రొఫెషనల్ వింగ్ సభ్యులు కొండయచౌదరి, కిరణ్‌కుమార్, సతీష్, నవీన్, ప్రసన్న, రాంబాబు తదితరులు ఎన్నికల సందర్భంగా నియోజకవర్గానికి చేరుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావలిసిన ఆవశ్యకతను వివరిస్తున్నారు. ఈ క్రమంలో వింగ్స్ సభ్యులు బుధవారం కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో అర్బన్‌బ్యాంకు ఛైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, నాదెళ్ల శ్రీరామ్, ఆళ్ల హరిబాబు, మద్దిపట్ల సురేష్ పాల్గొన్నారు. అలాగే కొవ్వూరులో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు ఇంటింటికీ వెళ్లి కూటమి మేనిఫెస్టోను బొట్టుపెట్టి ప్రచారం చేశారు. మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి స్థానిక అచ్చాయమ్మకాలనీలో కూటమికి పట్టం కట్టాలని ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుకు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పొట్రు తులసీ ధనలక్ష్మి, గద్దె రేణుక, జె.గీతాకుమారి, పి.ఉషారాణి, ఎ.ఝాన్సీ పాల్గొన్నారు.

**తాళ్లపూడి:** మండలంలోని అన్నదేవరపేటలో కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి, యువగళం సభ్యులు, తాళ్లపూడిలో బీజేపీ ఓబీసీ అధ్యక్షుడు కలిశెట్టి సన్యాసినాయుడు, జనసేన పట్టణాధ్యక్షులు అయితం మణికంఠ ప్రచారం నిర్వహించారు. ముప్పిడికి సైకిల్ గుర్తుపై, పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటు వేయాలని నమూనా ఈవీఎంలతో ఓటర్లకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉండ్రాజవరం:** మండలంలోని వడ్లూరు గ్రామంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ కుమార్తె ఈలి రంగప్రియ, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉద్యోగాలు, కార్మికులకు ఉపాధి అవకాశాలు, రైతులకు గిట్టుబాటు ధరలు, సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే చంద్రబాబు నాయకత్వం అవసరమని వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. వేలివెన్నులో సర్పంచ్ అత్తిలి సత్యనారాయణ, ఉపసర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాసరావు, ఉండ్రాజవరంలో టీడీపీ నాయకుడు గన్నమని వెంకటసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.



యాదవోలులో టీడీపీలో చేరిన కోలా సత్యనారాయణ తదితరులు

**పెరవలి:** మండలంలోని నడుపల్లి, కానూరు, తీపర్రు, కాకరపర్రు, పెరవలి, కాపవరం, ముక్కామల, ఖండవల్లి, అన్నవరప్పాడు, మల్లేశ్వరం గ్రామాల్లో కూటమి ఎంపీ అభ్యర్థి పురందేశ్వరి పర్యటించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్, టీడీపీ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరాకచపాలన పోయి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుతాన్ని ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అతికాల శ్రీను, పిప్పర రవి, రంగినీడి గంగాధరం, పెన్మత్స సుబ్రహ్మణ్య వర్మ, సింహాద్రి సత్యనారాయణ, తలారి కృష్ణమూర్తి, భూపతిరాజు రవివర్మ, బొడ్డు రామాంజనేయులు, కంటిపూడి సూర్యనారాయణ, ప్రత్తిపాటి ప్రసాద్‌కుమార్ పాల్గొన్నారు.

### టీడీపీలో చేరికలు

దేవరపల్లి, మే 8: వైసీపీ పార్టీ విధ్వంసపాలనకు చరమగీతం పాడేరోజులు దగ్గర్లో ఉన్నాయని మాజీ సర్పంచ్ కోలా వెంకటసత్యనారాయణ అన్నారు. మండలంలోని యాదవోలులో ఆయనతో పాటు కోలా కిరణ్, అనిశెట్టి గంగరాజు, గడ్డం శ్రీనివాస్, అనిశెట్టి రాము, సూరిబాబు తదితర 100మంది నాయకులు, కార్యకర్తలు, మహిళలు టీడీపీ చేరారు. వారికి టీడీపీ మండలాధ్యక్షుడు ఆండ్రూ అనీల్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్యే విజయం కోసం కృషి చేసి యాదవోలులో అత్యధిక మెజారిటీ సాధిస్తే తనను విస్మరించడంతో పాటు గ్రామాభివృద్ధికి ఎలాంటి సహకారం అందించలేదని విమర్శించారు. జగన్ పాలనను అంతమొందించేందుకు టీడీపీ విజయం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గన్నమని హరికృష్ణ, నుదురుమాటి శ్రీనివాస్, పెనుమత్స సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## తికమక బ్యాలెట్

ఇబ్బందులు ఎదుర్కొన్న పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు



గోపాలపురంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ

గోపాలపురం, మే 8: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల్లో పని చేసే సిబ్బందికి ఓటు ఎక్కడ వేయాలో మూడు రోజుల పాటు అర్థం కాక తికమకపడ్డారు. ఈ నెల 6వ తేదీ మొదటి రోజు బీఆర్ అంబేడ్కర్ గురు కుల ఆశ్రమ పాఠశాలలో, రెండో రోజు తహశీల్దార్ కార్యాలయంలో, మూడో రోజు బీఆర్ అంబేడ్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. అయితే తమ ఓటు హక్కు ఎక్కడ వినియోగించుకో వాలో అర్థం కాక పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు తికమకపడ్డారు. దీంతో తమ ఓటు ఎన్నికల్లో వినియోగించుకోలేమనే గందరగోళంలో ఉద్యోగులు ఉన్నారు. ఈసారి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అర్థం కాని పరిస్థితుల్లో ముగిసింది.

### సొమ్మసిల్లిన అంగన్వాడీ టీచర్

పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వెళ్ళిన సంజీవపురం గ్రామానికి చెందిన మడకం గంగారత్నం అంగన్వాడీ టీచర్ లైన్‌లో నిలబడి ఓటు వేసేందుకు దగ్గరకు వెళ్లి కుప్పకూలిపోయారు. హుటాహుటిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేఎల్ శివజ్యోతి ఆమె వద్దకు వచ్చి తన వాహనంలో సామాజికి ఆరోగ్య కేంద్రానికి పంపించారు. చికిత్స పొందిన అనంతరం గంగారత్నం మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వెళ్లి లైన్‌లో నిలబడ్డానని, ఓటు వేసేందుకు ఎక్కువ మంది రావడంతో నాలుగు లైన్లు కిక్కిరిసిపోయాయన్నారు. మధుమేహంతో బాధపడుతున్న తాను ఉక్కబోతకు గురై సొమ్మసిల్లి పడిపోయానని చెప్పారు.

## రైల్వే మహిళా పారిశుధ్య కార్మికుల జీతాల సమస్య

'ఆంధ్రజ్యోతి' కథనాన్ని సుమోటోగా స్వీకరించిన డీఎల్ఎస్ఏ ..నోటీసు జారీ

రాజమహేంద్రవరం, మే 8(ఆంధ్రజ్యోతి): రైల్వే మహిళా పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సుమోటాగా కేసు నమోదు చేసింది. రైల్వే మహిళా పారిశుధ్య కార్మికులకు ఐదు నెలల నుంచీ జీతాలు ఇవ్వకపోవడాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. పొరుగు సేవల విధానంలో పని చేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు ఓ కాంట్రాక్టరు రెండు నెలలు, మరో కాంట్రాక్టరు మూడు నెలల జీతం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తుండడం, ఒక నెల జీతమైనా ఇవ్వాలని అభ్యర్థించిన కార్మికులను విధుల నుంచి తొలగిస్తామంటూ బెదిరించడాన్ని కథనాల్లో వివరించడం జరిగింది. రైల్వే అధికారుల నిర్లిప్తతను కూడా ప్రశ్నించడం జరిగింది. ఈ కథనాలను రాజమండ్రిలోని జిల్లా న్యాయ సేవాధికారం సంస్థ(డీఎల్ఎస్ఏ) సుమోటాగా స్వీకరించి ప్రీ లిటిగేషన్ కేసు నెం.753/2023గా నమోదు చేసింది. కార్మికులు పని చేస్తున్న రైల్వే హెల్త్ సెంటర్ అధికారులకు పారా లీగల్ వలంటీర్ ద్వారా డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాశ్ బాబు నోటీసు పంపించారు. ఈ నెల 16న ఉదయం 10.30గంటలకు లోక్ అదాలత్ ముందు హాజరు కావాలని ఆదేశించారు.

# కూలిన చెట్టుతో ప్రయాణికుల ఇబ్బందులు



- పట్టించుకోని కొవ్వూరు ఆర్టీసీ అధికారులు

కొవ్వూరు, మే 8: కొవ్వూరు ఆర్టీసీ బస్టాండ్‌లో మంగళవారం కురిసిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి చెట్టు కూలిపోయింది. ప్రయాణికులు బస్టాండ్ లోపలికి వెళ్లే మార్గంలో ఉన్న భారీ వృక్షం నేల వారింది. దీంతో ప్రయాణికులు చెట్టు దాటుకుని బస్టాండ్ లోపలికి వెళ్లాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. చెట్టు కూలిపోయి 24 గంటలు దాటినా ఆర్టీసీ అధికారులు చెట్టును తొలగించే చర్యలు చేపట్టక పోవడంతో ప్రయాణికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాత్రి సమయంలో చీకట్లో చెట్టు కనిపించక ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఇప్పటికయినా అధికారులు స్పందించి బస్టాండ్ లోపలికి మార్గానికి అడ్డంగా పడిన చెట్టును త్వరితగతిన తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## లక్ష్మీనారాయణుడికి విశేష పూజలు



నిడదవోలు, మే 8: మండలంలోని మునిపల్లిలో లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో బుధవారం విశేష పూజలు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఏడు వారాలు పదకొండు ప్రదిక్షణల్లో భాగంగా స్వామి వారికి ప్రదిక్షణలు చేసి గోవిందనామాలు ఆలపించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు.

## రాష్ట్రంలో కూటమి విజయం ఖాయం

గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి



దేవరపల్లిలో రోడ్డుషో నిర్వహిస్తున్న మద్దిపాటి

దేవరపల్లి, మే 8: రాష్ట్రంలో కూటమి విజయం సాధిస్తుందని, వైసీపీ భూస్థాపితం అవుతుందని టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని త్యాజంపూడి, యర్నగూడెం, కృష్ణంపాలెం, సుబ్బరాయపురం, ధూమంతనగూడెం, రామన్నపాలెం, దేవరపల్లిలో రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిపాటి మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ప్రజల్లో మార్పును చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు, కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో డి.సువర్ణరాజు, ఆండ్రూ అనీల్, సుంకర దుర్గారావు, గన్నమని హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పోలవరం పునఃనిర్మాణం: లూథర్

గోపాలపురం, మే 8: విభజన హామీలతోపాటు పోలవరం పునఃనిర్మాణం కాంగ్రెస్‌తోనే సాధ్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మార్టిన్ లూథర్ అన్నారు. బుధవారం గోపాలపురంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టో ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండగా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి గుర్తుకు రాని మోదీకి ఒక్కసారిగా మమకారం పెరగడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలంటే కాంగ్రెస్‌ను ప్రజలు అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి జ్యేష్ఠ సతీష్‌బాబు, మండల అధ్యక్షుడు రామ్మోహనరావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### వేములూరులో అరుణకుమారి ప్రచారం..

కొవ్వూరు: మండలంలోని వేములూరులో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరిగెల అరుణకుమారి పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోను వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో పట్నాల శ్రీనివాస్, కొంబత్తుల వెంకటరమణ, గందం బాపూజీ, పాలకుర్తి ప్రభాకరచౌదరి, ఇందిరా ప్రియదర్శిని, గెడ్డం సాయిబాబా, గుమ్మాపు జాన్, మీసాల సత్యనారాయణ, కొయ్యా వెంకట్రావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మేనిఫెస్టోతో దేశ, రాష్ట్రాభివృద్ధి

ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు



ఓఎన్‌జీసీ రిటైర్డ్ ఉద్యోగిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న గిడుగు

రాజమహేంద్రవరం సిటీ, మే 8: కాంగ్రెస్ పార్టీ విధానాలు, మెనిఫెస్టోతో దేశ, రాష్ట్రాభివృద్ధి సాధ్యమౌతుందని రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు అన్నారు. బుధవారం రాజమహేంద్రవరం సిటీ, రూరల్, రాజానగరం నియోజకవర్గాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్ల మోదీ పాలనలో రైతులు, కార్మికులు, కర్షకులు, పేదలు తీవ్రంగా నష్టపోయారని, నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం పూర్తి చేయకుండా ప్రజలను అన్యాయం చేశారని మండిపడ్డారు. అలాగే రాష్ట్రంలో వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. రాష్ట్రం, దేశం బాగుపడాలంటే కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలన్నారు. అనంతరం రాజమహేంద్రవరం రూరల్‌లో ఓఎన్‌జీసీ రిటైర్డ్ మేనేజర్ బీఎస్‌బీ ప్రసాద్ కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు గిడుగు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే రాజమహేంద్రవరంలో సిటీ అభ్యర్థి బోడా వెంకట్‌తోను, రూరల్‌లో అభ్యర్థి బాలేపల్లి మురళీధరరావుతోను, రాజానగరంలో అభ్యర్థి పెద్దబాబుతోను ఎన్నికల ప్రచారం చేశారు. హస్తం గుర్తుకు ఓట్లేసి తనను ఎంపిగాను, ఎమ్మెల్యేలుగా తమ ఏడుగురు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## నేటి నుంచి ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తు

రాజమహేంద్రవరం, మే 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో 2024-25 ఏడాదికి మొదటి విడత ప్రవేశాల కోసం దరఖాస్తులు కోరుతున్నామని ధవళేశ్వరం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్ఆర్ఆర్ కృష్ణన్ తెలిపారు. ఈ నెల 9 నుంచి జూన్ 10వరకూ iti.ap.gov.in వెబ్‌సైటులో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒరిజినల్స్, రెండు జిరాక్సు కాపీలతో వచ్చి వెరిఫికేషన్ చేయించుకొని రశీదు పొందాలని సూచించారు. మరిన్ని వివరాలకు 92940 50231, 78010 95303 నెంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.